بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR**
Qadian

www.akhbarbadr.in

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَاِذَا سَاَلَكَ عِبَادِيۡ عَنِّيۡ فَاِنِّيۡ قَرِيۡبٌ ؕ اُجِيۡبُ دَعۡوَةَ الدَّاعِ اِذَا دَعَانِ ۙ فَلۡيَسۡتَجِيۡبُوۡا لِيۡ وَلۡيُؤۡمِنُوۡا بِيۡ لَعَلَّهُمۡ يَرۡشُدُوۡنَ ۝

అనువాదం: నన్ను గూర్చి నా దాసులు నిన్ను ప్రశ్నించినప్పుడు నిశ్చయముగా నేను సమీపముననే వుందును. నన్ను పిలుచుచు ప్రార్ధించువారి ప్రార్థనకు నేను సమాధానమిత్తును. కనుక వారు సన్మార్గమును అవలంభించుటకు సావధానులై నా ఆదేశమును వినవలయును, నా యందు విశ్వాసముంచ వలెయును.

(బఖరహ్: 187)

సంపుటి: 11. సంచిక : -12. సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్ , ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్. వార్షిక చందా: 600/-రూ॥
తేది: 19 - మార్చి 2026 క్రీ, శ. 29- రమజాన్ 1447 హి,ఖ. 19 - అమాన్ 1405 హి, శ.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవచనాలు:

## రమజాన్ కరుణా, మన్ననలతో పాటు నరకం నుండి మోక్షమును కల్గిస్తుంది.

హజ్రత్ సల్మాన్ ఫారసి రజి ఇలా ఉల్లేఖించారు. షఃబాన్ మాసపు చివరి రోజున ఇహపరలోకాల నాయకుడు మమ్ములను ఉద్దేశించి ప్రసంగించేవారు. ఇలా తెలిపారు: ఓ ప్రజలారా! మీపై అత్యంత వైభవంతమైన ఒక మాసము ప్రవేశించింది. ఇది ఎంతటి శుభప్రదమైన మాసము అనగా, ఈ మాసములోని ఒక రాత్రి వెయ్యి రాత్రుల కంటే ఎంతో గొప్పది. అల్లాహ్ తాలా ఈ మాసపు ఉపవాసములను విధిగావింపజేశాడు. ఈ మాసపు రాత్రులలో నమాజ్ చదువుటను నవాఫిల్‌గా నిర్ధేశించాడు. కావున ఎవరైతే ఈ మాసములో నవాఫిల్ తో పాటు సామిప్యతను పొందాలనుకుంటారో, వారు ఈ రమజాన్ కాకుండా కూడ ఇతర విధిని నెరవేర్చిన వారగుదురు. ఎవరైతే ఈ మాసములో పూర్తి బాధ్యతలను నెరవేర్చుతారో వారు, ఈ రమజాన్ కాకుండా ఇతర రోజులలో కూడ 70 విధులను నెరవేర్చిన వారగుదురు. ఇది సహనంతో కూడిన మాసం. ఈ సహనానికి ప్రతిఫలము స్వర్గం. బాధలను దూరం చేసుకొను మాసం. ఇది ఎంత గొప్ప మాసమనగా విశ్వాసుల సంపద వృద్ధి చెందును. ఈ మాసములో ఒక ఉపవాసుడికి భోజనం వడ్డించినచో పాపముల నుండి మోక్షము పొందుటకు, తమను నరకం నుండి విడిపించుకొనుటకు కారకమగును. ఉపవాసుడికి భోజనం వడ్డించువారికి ఉపవాసుడి సమానంగా ప్రతిఫలం లభించును. అంతమాత్రమున ఉపవాసుడి ప్రతిఫలంలో ఎలాంటి లోటు ఏర్పడదు. అనుచరులు ఇలా ప్రశ్నించారు. ఓ దైవ ప్రవక్త(స)! మాలోని ప్రతి ఒక్క వ్యక్తి ఉపవాసుడికి భోజనం వడ్డించే స్థోమతను కల్గిలేదు కదా! అందుకు ప్రవక్త (స) ఇలా అన్నారు. కొద్దిగా పాలను గాని లేదా మంచినీరుగాని లేదా ఖర్జూర పండును గాని ఇచ్చి ఉపవాసంను విరమింపజేసిన వ్యక్తికి కూడ, ఒక ఉపవాసుడికి సంతృప్తిగా భోజనం వడ్డించిన వ్యక్తికి లభించునంత పుణ్యఫలం లభిస్తుంది. అలాంటి వారికి అల్లాహ్ తాలా నా నీటితొట్టి నుండి దహంను తీర్చును. ఫలితముగా అతడు స్వర్గంలో ప్రవేశించునంత వరకు అతనికి దాహం వేయదు. ఇది ఎంత గొప్ప మాసమనగా, దీని మొదటి దశక రోజులు కరుణా ప్రపూర్ణతను కూడినవై, మధ్య దశక రోజులు క్షమాపణ కూడినవై, చివరి దశక రోజులు నరకం నుండి మోక్షంను కల్గించునవై ఉండును. ఎవరైతే తన సేవకుడి పనిలో సౌలభ్యంను కల్గించునో అల్లాహ్ తాలా అతనిని క్షమించివేయును. అతనిని నరకపు అగ్ని నుండి కాపాడును.

## విశ్వాసుడు తన ఉనికి ద్వార తనను తానుగా అల్లాహ్ మార్గంనకు అర్పించుకోవలెను.

**(ఉపదేశములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం)**

ఒకవేళ అల్లాహ్ తాలా కోరుకున్నట్లయితే ఇతర మతాల వారి వలే ఈ సమాజానికి కూడ ఎలాంటి నిబంధన విధించేవాడు కాదు. కాని అతడు ఈ నిబంధనలను ప్రయోజనాల కోసమే విధించాడు. నా దృష్టిలో కదలాడుతున్న వాస్తవం ఏమిటనగా, మానవుడు ఎప్పుడైతే స్వత్యతతో, సంపూర్ణ స్వచ్చతతో ఈ శుభప్రదమైన మానవు ప్రయోజనాల నుండి నన్ను దూరం చేయకుము అని అల్లాహ్ తాలా ఆస్థానంలో వేడుకుంటాడో, అప్పుడు అల్లాహ్ తాలా అతనిని అట్టి ప్రయోజనాల నుండి దూరం చేయడు. ఒకవేళ ఇలాంటి పరిస్థితులలో ఒకవేళ మానవుడు రమజాన్ మాసంలో అనారోగ్యమునకు గురైనచో, అటి అనారోగ్యము కూడ అతని కొరకు కరుణా ప్రదమవుతుంది. ఎందుకనగా ప్రతి ఒక్క ఆచరణ ఫలితము సంకల్పంపై ఆధారపడి ఉంటుంది. కావున విశ్వాసుడు తన ఉనికి ద్వార తనను తానుగా అల్లాహ్ మార్గంనకు అర్పించుకోవలెను. ఏ వ్యక్తి అయితే ఉపవాస దీక్షలు పాటించలేక పోతాడో, కాని అతని మనస్సు మాత్రం బహుశా నేను కూడ ఆరోగ్యవంతముగా ఉన్నచో ఉపవాసం పాటించేవాడిని అని తల్లడిల్లుతుందో, అతని మనస్సు అతనిని కలిచి వేస్తున్నచో దేవదూతలు అతని కోసం ఉపవాసంను పాటిస్తారు. ఇందుకు నిబంధన ఏమిటనగా, ఇందులో ఎలాంటి సాకు ఉండకూడదు. అలాంటప్పుడు అల్లాహ్ తాలా ఎట్టి పరిస్థితులలో అతనిని పుణ్యఫలం నుండి దూరం చేయడు. ఇదొక అత్యంత సూక్ష్మాంశం. ఒకవేళ ఏదేని వ్యక్తిపై (అతని అలసత్వం వలన ) ఉపవాసాలు భారమైనచో, నేను అనారోగ్యముగా ఉన్నాను. నా ఆరోగ్యం ఇలా ఉన్నది. ఒకవేళ నేను ఒక్క పూట భోజనంను వదిలి వేసినచో ఫలాన ఫలాన జబ్బులలో పడిపోతాను, అలా జరుగుతుంది, ఇలా జరుగుతుంది అని తనకు తాను ఏదో ఏదో ఊహించుకుంటున్నచో అలాంటి వ్యక్తి స్వయముగా అల్లాహ్ అనుగ్రహాలను భారంగా భావించువాడగును. అలాంటి వ్యక్తి ఎప్పుడు పుణ్యఫలముకు అర్హుడగును. కాని రమజాన్ మాసం వస్తుందని ఒక వ్యక్తి మనస్సు సంతోషపడినప్పుడు, వచ్చినచో ఉపవాసములు పాటించెదను అని అట్టి మాసం కోసం ఎదురు చూస్తూ ఉన్నప్పుడు, అనుకోకుండా అనారోగ్యమునకు గురైె ఉపవాసములు పాటించనిచో, అలాంటి వ్యక్తి ఆకాశంపై ఉపవాసాలను కోల్పోలేదు.

**(తఫ్సీర్ మసీహ్ మౌవూద్ (అ) సంపుటి 1, పేజి 262, ప్రచురణ, నజారత్ నషర్ వ ఇషాఅత్ ఖాదియాన్ 2004)**

## రమజాన్ మాసంలో ఖుర్ఆన్ మజీద్ పారాయణం పూర్తి చేయు ప్రాధాన్యత.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు షహరు రమజానల్లజి ఉన్‌జిల ఫీహిల్ ఖుర్ఆన్ ను విశ్లేషిస్తూ ఇలా పేర్కొన్నారు:

ఈ సూక్తి యొక్క మూడవ అర్థమేమనగా, రమజాన్ మాసంలో ఖుర్ఆన్‌ను పూర్తిగా అవతరింపజేయడం జరిగింది. ఈ విషయం అహదీస్‌లలో హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్‌హా ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చివరి అనారోగ్య స్థితిలో హజ్రత్ ఫాతిమా రజి యల్లాహు అన్‌హాతో ఇలా అన్నారు. అన్న జిబరీల కాన యుఆరిజునియల్ ఖుర్ఆన ఫీ కుల్ల సనతిన్ మర్రతన్ వ ఇన్నహు ఆరజనియల్ ఆమ మర్రతైని. అనగా జిబ్రాయీల్ ప్రతి సంవత్సరం రమజాన్ మాసంలో ఖుర్ఆన్ మొత్తంను ఒకసారి నాతో పారాయణం చేయించేవాడు. కాని ఈ సంవత్సరం అతడు నాతో రెండు సార్లు పారాయణం చేయించాడు. కావున నా మరణం సమీపిస్తున్నదని నాకు అర్థమైనది. (షరఅ అలామతు జర్కాని అలల్ మవాహిబ్ లి దున్నియతు ఫసలుల్ అవ్వల్ ఫీ అత్‌మామ తఅలా నిఅమతి అలైహి బఫాతిహ)

(12వ పేజిలో చదవగలరు)

### అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్‌కు ఆరోగ్య వంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను సమకూర్చు గాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక!

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

సంపాదకీయం: لَا اِلٰہَ اِلَّا اللّٰہُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰہِ

# భారతదేశ అహ్మదీయుల కొరకు ఉర్దూ భాష యొక్క ఆవశ్యకత.

ఉర్దూ భాష ప్రారంభం క్రీ॥ శ॥ 13వ శతాబ్ధములో జరిగింది. భారత దేశంలోని అనేక ప్రాంతాలలోని సాంస్కృతి, సాంప్రదాయాలను, ఉచ్చరణల విధానాలతో కలగలసి 18 వ శతాబ్ధపు చివరిలో మాతృభాషగా తన ప్రత్యేకతలను పరిపూర్ణ స్థాయికి చేర్చుకున్నది. అది ఎంతటి ప్రాముఖ్యతను సాధించనదనగా, భారతదేశంలోని అనేక ప్రాంతాల, అనేక మతాల ప్రజలు కూడ దీనిని సులువుగా అర్థం చేసుకోగలిగారు. అందువలన అల్లాహ్ తాలా హ॥్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ వ మహ్దీ మౌవూద్ అలైహిస్సలాం గారిని ఈ భాషలోనే ఇస్లాం ప్రచారం చేయమని, జాతులను సంస్కరించమని అవతరింపజేశాడు. కావున మనం కనిపించునదేమనగా, హ॥్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రచనలు అధికముగా ఉర్దూ భాషలోనే ఉన్నాయి. కొన్నింటిని అరబి మరియు ఫారసి భాషలలో కూడ రచించారు. హుజూర్ (అ) గారి ప్రభావ వంతమైన , అనర్గళమైన రచనలు అరబి మరియు ఫారసి భాషలలో కూడ ఉన్నాయి. అదే విధముగా హుజూర్ (అ)పై అవతరించిన దైవవాణిలు ఉర్దూ భాషలోనే కాకుండా ఎక్కువగా అరబి మరియు ఫారసి, చివరికి ఆంగ్లేయ, హింధి భాషలలో కూడ ఉన్నాయి. కాని అన్నిటి కంటే ఎక్కువగా వారి రచనలు, పద్యాలు ఉర్దూ భాషలోనే ఉన్నాయి.

ఉర్దూ లేఖన విధానం నిజానికి ఫారసి మరియు అరభి భాషల లేఖనంను పోలి ఉంటుంది. అదే విధముగా హింధి లేఖనము సంస్కృత భాషను పోలి ఉంటుంది. కాని నేటి కాలపు సంభాషణలలో హింధి మాట్లాడేవారు ఉర్దూ భాషను కూడ చాలా బాగా అర్థం చేసుకుంటారు. ప్రస్తుతం భారతదేశంలో హింధి మరియు ఉర్దూ భాషల లేఖన విధానాలు భిన్నముగా ఉన్నప్పటికి సంభాషణ విధానం చాలా వరకు ఒకేలా ఉంటుంది. కావున ఆ రెండింటిని ఒకదానితో మరొక దానిని వేరు చేయలేము. ఉర్దూ భాషకు ఉన్నటు వంటి మరొక ప్రత్యేకత ఏమిటనగా, అరబి మరియు ఫారసిలను పోలి నట్లు ఉండడం వలన ఉర్దూ తెలిసిన వారు అరబి మరియు ఫారసి భాషలను కూడ చాలా తెలికగా అర్థం చేసుకోగలరు. నిజానికి వాటిలో నేర్పును కూడ సాధించవచ్చును. అలాగే జరిగింది. ఒకవేళ గత మూడు శతబ్ధాలుగా భారతదేశంలో ప్రచురించబడుతున్న ఉర్దూ పుస్తకాలను చూసినచో, ఆ పుస్తకాలు ముసల్మానులను ఇస్లామీయ అంశాలకు చాలా దగ్గరకు చేర్చడంలో కీలక పాత్రను పోషించాయని చాలా స్పష్టముగా అర్థమవుతుంది.

ఈ క్రమంలోనే సయ్యదినా హ॥్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక ప్రధాన అంశంను తెలియజేశారు. వారు (అ) ఇలా తెలిపారు. ఆ॥ హ॥్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అల్లాహ్ తాలా ప్రపంచీకులందరి సంస్కరణ కోసం అవతరింపజేశాడు. అందుకే జుమా అధ్యాయంనకు చెందిన వ ఆఖరీన మిన్‌హుం లమ్మా యల్‌హఖూ బిహిం అనే సూక్తి ప్రకారం ప్రవక్త (స) గారికి రెండు అవతరణలు నిర్ణయించబడ్డాయి. మొదటి అవతరణలో మార్గదర్శకం సంపూర్ణతకు చేరుకున్నది. కాని ఈ మొదటి అవతరణలో మార్గదర్శకం సంపూర్ణతకు చేరుకున్నప్పటికి ప్రపంచ వ్యాప్తముగా ప్రచారం చేయుటకు తగిన సామాగ్రి అందుబాటులో లేకుండెను. అందువలనే ప్రవక్త (స) రెండవ అవతరణ సంపూర్ణ మార్గదర్శకంను ప్రపంచ వ్యాప్తముగా విస్తరింపజేయుటగా నిర్ణయించబడింది. ప్రచార సాధానలు అందుబాటులోకి వచ్చిన తరువాత ప్రవక్త (స) పరోక్షముగా ఇమాం మహ్దీ వ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రూపంలో అవతరించనున్నారు. ఆ కాలంలో అల్లాహ్ తాలా ప్రచారం కోసం ఎంచుకున్న భాష ఉర్ధు భాష. భారతదేశంలోని ఉర్దూ భాష హ॥్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలంలో, మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బోధించే బోధనల భారమును మిగిలిన భాషల కంటే ఎక్కువ స్థాయిలో మోయగలిగిన స్థాయికి చేరుకున్నది. అదే విధముగా మసీహ్ మౌవూద్ పై అవతరించునట్టి ఆ బోధనలను మానవుని మనస్సులో చెదరిపోకుండ స్థిర పర్చు స్థాయికి చేరుకున్నది. ఈ విషయాన్ని గూర్చి హ॥్రత్ మసీహ్ మవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు:

“ వ ఆఖరీన మిన్‌హుం లమ్మా యల్‌హఖూ బిహిం సూక్తి ప్రకారం మరియు అదే విధముగా ఖుల్ యా అయ్యుహన్నాసు ఇన్ని రసూలుల్లాహి ఇలైకుం జమీఅన్ సూక్తి ప్రకారం ఆ॥ హ॥్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రెండవ అవతరణ అవసరమైనది. అన్ని సేవారంగాలు అనగా రైల్లు, టెలిగ్రాం, పడవలు, ప్రింటింగ్ ప్రెస్‌లు, తపాల శాఖ, అనేక భాషల పట్ల అవగాహణ, ప్రత్యేకించి భారతదేశంలోని హిందువులు మరియు ముస్లింల ఉమ్మడి భాష అయిన ఉర్దూ వంటివి ఆ॥ హ॥్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో తమ అన్వేషణల వలన ఇలా అభ్యర్థించు కున్నాయి. ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! సేవకులమైన మేమందరం సిద్ధముగా ఉన్నాము. ప్రచార బాధ్యతను నిర్వహించడానికి నిరంతరం కృషిచేయుటకు అందుబాటులో ఉన్నాము. మీరు రండి!. మీ బాధ్యతను మీరు పూర్తి స్థాయిలో నెరవేర్చండి. ఎందుకనగా మీరు ప్రపంచ మానవులందరి కోసం అవతరించాను అని మీరు వాగ్దానం చేశారు. కావున నేడు ఆ సమయం ఆసన్నమైనది. మీరు ఈ భూమండలంపై ఉన్నటు వంటి అన్ని జాతుల ప్రజలకు ఖుర్‌ఆన్ బోధనలను ప్రచారం చేయండి. ఈ ప్రచారంను పరిపూర్ణ స్థాయికి తీసుకవెళ్ళవచ్చును. సత్య నిదర్శనం కోసం మానవులందరి మధ్యలో వాస్తవికతతో కూడిన ఖుర్‌ఆన్ ఆధారాలను వ్యాపింపజేయవచ్చును. అప్పుడు ఆ॥ హ॥్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆధ్యాత్మిక ఇలా సమాధానం ఇచ్చింది. చూడండి! నేను పరోక్షముగా అవతరిస్తాను. కాని నేను భారతదేశంలో అవతరిస్తాను. ఎందుకనగా మతపరమైన ఉత్సాహం, అనేక మతాలు సమ్మేళనం అక్కడే ఉన్నాయి. పైగా ఆ దేశంలో విభిన్న మతాల వారితో వాధించుటకు, చర్చించుటకు కావలసిన స్వేచ్ఛ, స్వతంత్ర్యము కూడ అక్కడే ఉన్నాయి. ”

**(తోహఫ గోల్డవియా పేజి 164-165, ప్రచురణ ఖాదియాన్)**

మొత్తానికి పైన పేర్కొనబడిన ఆధారముగా భారతదేశంలోని అహ్మదీయుల, అది కూడ ఉర్దూ భాష మాట్లాడగలిగిన వారి బాధ్యత ఏమిటనగా, భారత దేశంలో అవతరించినటు వంటి ఆ॥ హ॥్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ సంపూర్ణ ప్రతిరూప అవతారపురుషుడికి సహాయకుడిగా మారవలెను. మరియు అన్ని రకాలుగా సహకరించవలెను. ఇస్లాం ప్రచారపు ఆధ్యాత్మిక జిహాద్‌లో కలం, వాక్కు, ఆర్థికంగా అన్ని విధాలుగా పాల్గొనాలి. ఎందుకనగా ఆ॥ హ॥్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆధ్యాత్మిక అందుబాటులో ఉన్నటు వంటి అన్ని రకాల సాధనాలకు ఇచ్చిన సమాధానం ఏమిటనగా, ఒక్క భారతదేశంలోనే ఆ॥ హ॥్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సంపూర్ణ ప్రతిరూపం లక్ష్యమునకు సఫలీకృతం మరియు విజయం లభించగలదు. ఎందుకనగా ఇక్కడ ఉర్దూ భాష ఒక కేంద్రీయ పాత్రను పోషిస్తున్నది. భాష పరంగా చూసినచో ఇది సుమారుగా భారతదేశంలోని 12 రాష్ట్రాలలో అమలులో ఉన్నటు వంటి భాష. ఎందుకనగా హింధి మాట్లాడేవారు కూడ ఉర్దూను అర్థం చేసుకోగలరు, మాట్లాడగలరు. అందుకే హ॥్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి అధిక ఆధ్యాత్మిక రచనలు ఉర్దూ భాషలోనే ఉన్నాయి. అంతేగాకుండా నేటి కాలంలో వర్తమాన ఖలీఫాలు కూడ ప్రత్యేకించి హ॥్రత్ అఖ్దస్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా గారి శుభప్రదమైన ప్రసంగాలు, ఉపన్యాసాలు, ప్రశ్నోత్తరాల కార్యక్రమాలు అన్నియు ఉర్దూ భాషలోనే కొనసాగుతున్నాయి. కావున ఆ ఆధ్యాత్మిక సంపదను అర్థం చేసుకోవడానికి, నిజానికి సంభాషణల పరంగా చూసినచో హింధి మరియు ఉర్దూ సమానత్వంను కల్గియున్నాయి కావున మనం ఉర్దూ భాషను నేర్చుకోవడం చాలా ముఖ్యం. ప్రత్యేకించి హింది మాట్లాడగలిగే రాష్ట్రాలలో ఉన్న అహ్మదీయులు, ఆధ్యాత్మిక పరంగా తమను తాము సజీవ పర్చుకోవడం కోసం, మన సమాజాన్ని సజీవ పర్చుకోవడం కోసం వారు వెంటనే ఉర్దూ భాషను నేర్చుకోవాలి. ఆ భాషలను ఆచరణలోకి తీసుకరావాలి. హ॥్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి విజ్ఞానవంతమైన రచనలను ఆధ్యాయణం చేస్తూ ప్రచార బాధ్యతను నెరవేర్చాలి. వాస్తవానికి ఆ॥ హ॥్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆధ్యాత్మిక ముందే సమాధానం ఇచ్చింది. అనగా భారతదేశంలో మతపరమైన స్వతంత్ర్యం గలదు. నిజానికి ఇది సత్యం. ప్రపంచంలోని ఇతర దేశాల కంటే భారతదేశంలోనే మతపరమైన స్వేచ్ఛ, ప్రచార పరమైన స్వేచ్ఛ ఎక్కువగా ఉన్నది. హ॥్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా గారు ఉర్దూ భాషను నేర్చుకొను విషయంను గూర్చి ఆసక్తిని పెంచుతూ తమ 2 జులై 1993 నాటి జుమా ప్రసంగంలో ఇలా తెలిపారు.

“ నా రెండవ హితబోధ ఏమిటనగా, మీరు ఉర్దూ పట్ల ఎక్కువ శ్రద్ధను చూపండి. దైవవాణులే కాకుండా హ॥్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అధిక రచనలు ఉర్దూ భాషలోనే ఉన్నాయి. మీరు ఉర్దూ నేర్చుకోనంత వరకు హ॥్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి విజ్ఞానభరిత రచనలలో పేర్కొనబడిన ఆధ్యాత్మిక అంశాలను గూర్చి సరైన అవగాహనను పెంచుకోలేరు. ఎందుకనగా హుజూర్ (అ) స్వీయ రచనలు చదవడం వలన లభించే మాధుర్యం, ఉత్సాహం అనువాదంలలో లభించదు. ”

కావున అహ్మదీయుల బాధ్యత ఏమిటనగా, ఉర్దూ నేర్చుకుంటూ, హ॥్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు ఖులఫాల ఆధ్యాత్మిక ఖజానలతో తమ ఆధ్యాత్మిక దాహంను తీర్చుకుంటూ, సత్యాన్వేషకులకు కూడ అట్టి సంజీవనితో దాహం తీర్చువలెను. ఇందుకు అల్లాహ్ తాలా అనుగ్రహించుగాకా!. ఆమీన్.

❁ ❁ ❁

# జుమా ప్రసంగము

**పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తాలా ఈ సూక్తిలో మరియు అనేక ఇతర సూక్తులలో ప్రచారం చేయమని సూచించడం జరిగిందో, అక్కడే ఉత్తమోత్తమ విధానంలో ప్రచారం చేయాలని ఆదేశించాడు. హితోపదేశం చేశాడు. తద్వార ఇతరులపై మంచి ప్రభావం పడుతుంది. ప్రయోజనం కూడ చేకూరుతుంది.**

---

**సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయవల్ల, అహ్మదీయ ముస్లిం జమాత్ విజ్ఞానం మరియు హేతుబద్ధతతో మాట్లాడుతుంది మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పవిత్ర ఖురాన్‌లో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ప్రసాదించిన బోధనలకు అనుగుణముగా మరియు స్వయముగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రచారం ఆచరించిన చూపిన మార్గంలో చేస్తుంది**

---

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడా ప్రచారం చేయమని ఆదేశించారనే విషయాన్ని , అందుకు అవసరమైన ఆజ్ఞలు మరియు సూచనలను ఇచ్చారని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. ఈ విషయంలో అనేక కథనాలు అందుబాటులో ఉన్నాయి.**

---

**హిక్మత్ అనేది సమయం మరియు సందర్భం ప్రకారం తగిన ప్రసంగాన్ని కూడా సూచిస్తుంది. ఈ అర్థం ప్రకారం, ఒకరు ప్రచారం చేస్తున్నప్పుడు, ఆ క్షణానికి తగిన విధంగా మాట్లాడాలని ఈ సూక్తి సూచిస్తుంది. కొన్ని వాదనల ద్వారా, ప్రత్యర్థి రెచ్చగొట్టబడి కోపంగా మారే ప్రమాదం ఉంటే, మరియు అలాంటి స్థితిలో అతను మీ మాటలను వినని ప్రమాదం ఉంటే, మీరు అతన్ని అనవసరంగా రెచ్చగొట్టడం సముచితం కాదు.**

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 12 డిసంబర్ 2025, ( 12 ఫతహ్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

اُدْعُ اِلٰى سَبِيْلِ رَبِّكَ بِالْحِكْمَةِ وَالْمَوْعِظَةِ الْحَسَنَةِ وَجَادِلْهُمْ بِالَّتِيْ هِيَ اَحْسَنُ ۔ اِنَّ رَبَّكَ هُوَ اَعْلَمُ بِمَنْ ضَلَّ عَنْ سَبِيْلِهٖ وَهُوَ اَعْلَمُ بِالْمُهْتَدِيْنَ (النحل 126)

**అనువవాదం: "వివేకము, మంచి ఉపదేశముతో నీ ప్రభువు మార్గం వైపు ఆహ్వానించుము. వారితో ఉత్తమమైన నిదర్శనముతో చర్చి జరుపుము. తన మార్గం నుండి తప్పిపోయిన వారిని గూర్చి నిశ్చయంగా, నీ ప్రభువుకే బాగా తెలుసు. మార్గనిర్దేశం పొందిన వారిని గూర్చి కూడ ఆయనకే ఎక్కువ తెలుసు."**

(అన్నహల్:126)

పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తాలా ఈ సూక్తిలో మరియు అనేక ఇతర సూక్తులలో ప్రచారం చేయమని సూచించడం జరిగిందో, అక్కడే ఉత్తమోత్తమ విధానంలో ప్రచారం చేయాలని ఆదేశించాడు. హితోపదేశం చేశాడు. తద్వార ఇతరులపై మంచి ప్రభావం పడుతుంది. ప్రయోజనం కూడ చేకూరుతుంది. ఇందుకు అనుగుణముగా నడుచుకునేవారి ప్రచారం ఎల్లప్పుడు ఫలములను, ఫలితములను అందిస్తుంది. అల్లాహ్ దయవల్ల వారు చాలా వరకు విజయం సాధిస్తారు.

అందువల్ల, ఎల్లప్పుడూ ఈ సూత్రాన్ని గుర్తుంచుకోవాలి. నేటి రోజుల్లో, సోషల్ మీడియా కారణంగా, ప్రచారం చాలా సులభం అయిందని ప్రజలు భావిస్తారు. ప్రచారం పట్ల మక్కువ ఉన్నవారు, చాలా ఉత్సాహంగా ప్రచారం చేయడానికి ప్రయత్నిస్తారు. మరికొందరు ప్రచారంకు అనుమతించబడిన దేశాలలో బహిరంగ ప్రదేశాలకు వెళ్ళి ప్రచారం చేస్తుంటారు. పాకిస్తాన్‌లో ప్రచారం చేయడానికి అనుమతి లేదు. సందేశాన్ని ప్రచారం చేయడం పట్ల మక్కువ ఉన్న ఈ వ్యక్తులు, ఈ ప్రదేశాలకు వెళ్ళి ప్రచార కోరికను తీర్చుకుంటారు. ఇది మంచి విషయం; అయితే, తబ్లీగ్‌లో మీరు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవలసిన కొన్ని షరతులు మరియు మర్యాదలు కూడా ఉన్నాయి. లేకపోతే, ఇది ప్రతికూలంగా మారుతుంది.

అల్లాహ్ ఈ సూక్తిలో వివరించినట్లుగా. ముందు మీరు ఆ విషయాన్ని అర్థం చేసుకోవాలి, ఆపై ప్రచారం చేయాలి. ఎందుకంటే కొంతమంది వ్యక్తులు తమ ప్రచారం ద్వారా ఇతరులపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతారు. సానుకూల ప్రభావాన్ని చూపే బదులు, ఇది ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. కొన్నిసార్లు, అహ్మదీయేతరులకూ జమాత్‌పై మరియు దాని బోధనలపై అభ్యంతరాలు లేవనెత్తే అవకాశం ఇవ్వబడుతుంది. అవి పూర్తిగా ఆధారహితమైన అభ్యంతరాలు.

కొంతమంది కొత్తగా ప్రచార రంగంలోకి అడుగుపెట్టి, తమకు బలమైన వాదనలు ఉన్నాయని నమ్ముతారు. కానీ వారు బలమైన వాదనలు వినిపించలేనప్పుడు మరియు ప్రత్యర్థులను ఒప్పించలేనప్పుడు, వారు నిరాశలో పడిపోతారు. అయితే, నిరాశ చెందాల్సిన అవసరం లేదు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయవల్ల, మన దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయి. ఆం కొందరు వాటిని అర్థం చేసుకోలేకపోయినా లేదా వాటిని వ్యక్తపరచలేకపోయినా అది వేరే విషయం.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయవల్ల, అహ్మదీయ ముస్లిం జమాత్ విజ్ఞానం మరియు హేతుబద్ధతతో మాట్లాడుతుంది మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పవిత్ర ఖురాన్‌లో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు ప్రసాదించిన బోధనలకు అనుగుణముగా మరియు స్వయముగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రచారం ఆచరించిన చూపిన మార్గంలో చేస్తుంది. కాబట్టి, మనం ప్రచార రంగంలో పాల్గొనబోతున్నట్లయితే, మనం దానిని ఉత్తమ పద్ధతిలో ప్రచారం చేయాలి అనే వాస్తవాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి.

ఒక సందర్భంలో, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దీనిని గూర్చి అనగా ప్రచారంను గూర్చి చాలా ముఖ్యమైన మార్గదర్శకత్వం ఇచ్చారు. హుజూర్ (అ) ఇలా పేర్కొన్నారు: "ఇస్లాం బోధనలను అమెరికా మరియు యూరప్‌లో వ్యాప్తి చేయడానికి ఏమి చేయాలి అని నన్ను అడిగారు? కొంతమంది ఇంగ్లీష్ మాట్లాడే ముస్లింలు యూరప్ మరియు అమెరికాకు వెళ్లి, ప్రచారాలు మరియు బహిరంగ ప్రసంగాల ద్వారా, ఇస్లాం లక్ష్యాలను అక్కడి ప్రజలకు తెలియజేయడం సముచితమా?" ఆంగ్ల భాష తెలిసిన వారు విదేశాలకు వెళ్లి ప్రచారాలు చేయవచ్చా?. హుజూర్ (అ) ఇలా తెలిపారు. "సాధారణంగా, నేను ఈ ప్రశ్నకు 'అవును' అని ఎప్పుడూ సమాధానం చెప్పను." ఇది చాలా ముఖ్యమైన విషయం.ఎందుకనగా, హుజూర్(అ) పేర్కొన్నట్లుగా ఇంగ్లీషు లేదా మరేదైనా భాష నేర్చుకోవడం వల్ల మతపరమైన విజ్ఞానం రాదు. అనేక ఇతర ముఖ్యమైన విషయాలు ఉన్నాయి. వాటిని కూడ నేర్చుకోవాలి. నేను ఇప్పటికే చెప్పినట్లుగా, ఇక్కడ వివిధ ప్రదేశాలలో కూడా, ప్రజలు ప్రచారాలలో పాల్గొంటారు, కానీ వారు ప్రత్యర్థులు లేవనెత్తిన అభ్యంతరాలకు పూర్తి విజ్ఞానంతో మరియు వివరణాత్మక సమాధానాలను ఇవ్వలేరు. నేను ఇప్పటికే చెప్పినట్లుగా, సోషల్ మీడియాలో కూడా ఇదే సమస్య కనిపిస్తుంది.

అందువలన, ప్రతి ప్రచార కర్త, ప్రచారం పట్ల ఆసక్తి గలవారు ముందుగా తమ స్వంత పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి. ముందుగా, వారు సాధారణంగా లేవనెత్తే అభ్యంతరాలను సేకరించండి, వాటికి సమాధానాలు సాధారణంగా జమాత్ సాహిత్యంలో లభిస్తాయి. సమాధానం లభించకపోయినచో, ఆ దేశంలో పనిచేస్తున్న ప్రచార బృందాన్ని సంప్రదించి వారి నుండి నేర్చుకోవలెను. ఆబృందంలో పరిజ్ఞానం ఉన్నవారు ఉంటారు కావున వారి నుండి సహాయం పొందవచ్చు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా, "నేను ఇందుకు 'అవును' అని సమాధానం చెప్పను." మరల హుజూర్ (అ) ఇలా తెలిపారు: "ఇస్లాం బోధనల పట్ల పూర్తిగా అవగాహన లేనివారు, దాని అత్యున్నత గొప్పతనాల గురించి పూర్తిగా తెలియనివారు, నేటికాలపు విమర్శలకు మరియు అభ్యంతరాలకు సమాధానం ఇవ్వడానికి పూర్తిగా సన్నద్ధంగా లేనివారు. మరియు పవిత్రాత్మ ద్వారా బోధించబడని వ్యక్తులు."ఇది కూడా చాలా ముఖ్యమైన విషయం. ప్రచారం చేసే వ్యక్తి పరిశుద్ధాత్మ ద్వారా బోధించబడాలి మరియు అల్లాహ్‌తో సజీవ సంబంధాన్ని కలిగి ఉండాలి. మరల హుజూర్ (అ) ఇలా తెలిపారు. "అలాంటి వ్యక్తులు మా ప్రతినిధిగా ఎలా వెళ్ళగలరు?" ఇది ఆమోదయోగ్యం కాదు. మరల ఇలా తెలిపారు. తన బోధకులు సర్వశక్తిమంతుడైన

అల్లాహ్‌తో ప్రత్యేక సంబంధాన్ని కలిగి ఉండాలని, తద్వారా అల్లాహ్ వారికి మద్దతు ఇవ్వగలడు. మరల ఇలా తెలిపారు. "నా అభిప్రాయం ప్రకారం, ఇటువంటి ప్రయత్నం వలన కలిగే నష్టం, దాని ప్రయోజనం కంటే ఎక్కువగా ఉంటుంది. త్వరగా దుష్ప్రభావంను చూపుతుంది. అల్లాహ్ సహకరించినప్పుడే అలా జరుగదు." (ఇజాలా-ఎ-ఔహామ్, రూహానీ ఖజాయిన్, వాల్యూమ్. 3, పేజీలు. 516-517)

దీని అర్థం ఏమనగా, మనం ఆ విధంగా ముందుకు సాగితే, ప్రయోజనాలు పరిమితంగా ఉంటాయి, హాని ఎక్కువగా ఉంటుంది, అల్లాహ్ కోరుకుంటే తప్ప. కొన్ని సార్లు ప్రయోజనం కూడ కల్గుతుంది. ఒకటి లేదా రెండు వివిక్త ఉదాహరణలు ఉండవచ్చు, కానీ మొత్తంమీద, ప్రతికూల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, ఒక బోధకుడు మరియు అల్లాహ్ వైపు పిలుపునిచ్చే వ్యక్తి ఎల్లప్పుడూ గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా, మనం సందేశాన్ని ప్రచారం చేసేటప్పుడు, నెరవేర్చాల్సిన అనేక ఇతర విషయాలు ఉన్నాయి. వాటిని నెరవేర్చినప్పుడు మాత్రమే మనం సమర్థవంతంగా మరియు సరిగ్గా ప్రచారం చేయగలం.

తబ్లీగ్ విషయానికొస్తే, మనం గుర్తుంచుకోవలసిన మొదటి విషయం ఏమిటంటే, ప్రపంచం మొత్తానికి అనుకూలమైన బోధనలను తీసుకవచ్చిన ఏకైక మతం ఇస్లాం మతం మరియు అల్లాహ్ నుండి ఆ సందేశాన్ని తీసుకువచ్చిన ఏకైక ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం. పైగా అల్లాహ్ తాలా దైవ ప్రవక్త(స)ను శుభవార్తనిచ్చు వారిగా మరియు హెచ్చరిక దారుడిగా, ప్రజలందరికి, అన్ని దేశాలకు మరియు మొత్తం ప్రపంచానికి ప్రవక్తగా పంపాడు. అయినప్పటికీ, నేటికీ, మనం ఈ రోజు వరకు చరిత్రను పరిశీలిస్తే, ప్రపంచంలోని మొత్తం ముస్లిం జనాభా, నేటి ప్రపంచ జనాభాలో పావు వంతు కంటే తక్కువగా ఉన్నది. ఇలా ఎందుకు?. అందుకు గల కారణమేమనగా, ఇస్లాం సందేశం వివేక వంతముగా అందించబడలేదు మరియు ప్రచారం సరిగ్గా చేయలేదు. ముస్లింలు జిహాద్ ద్వారా ఇస్లాం సందేశాన్ని వ్యాప్తి చేయవచ్చని ముస్లింలు భావిస్తారు, అయితే జిహాద్ అనేది శత్రువులు మొదట దాడి చేసినప్పుడు మాత్రమే అనుమతించబడుతుంది. అవిశ్వాసులు మరియు ముస్లిమేతరులు ఇస్లాంపై దాడి చేసి దానిని నాశనం చేయాలని సంకల్పించిన సమయంలో మాత్రమే ముస్లింలకు జిహాద్ చేయడానికి మరియు ఖడ్గాన్ని ఎత్తడానికి అనుమతించబడినది. ఆ సమయంలో, అల్లాహ్ పవిత్ర ఖురాన్ యొక్క సూరా అల్-హజ్‌లో ఇలా పేర్కొన్నాడు:

**ఉజిన లిల్లజీన యుఖాతలూన బిఅన్నహుం జులిమూ వ ఇన్నల్లాహ అలా నస్‌రిహిం ల ఖదీర్. (హజ్:40)**

"ఎవరితో అనవసరంగా యుద్ధం చేయడం జరుగుతుందో వారికి మాత్రమే ప్రతిఘటించడానికి అనుమతి ఇవ్వబడుతుంది, ఎందుకంటే వారు అన్యాయం చేయబడ్డారు - మరియు వారికి సహాయం చేసే శక్తి అల్లాహ్‌కు ఉంది." ఇది అత్యంత ముఖ్యమైన అంశం. తరువాత, చరిత్ర సాక్ష్యమిస్తుంది అల్లాహ్ ముస్లింలకు సహాయం చేసి తన శక్తిని చూపించాడు. తన అధికారంను ప్రదర్శించాడు. కాబట్టి, అల్లాహ్ యుద్ధానికి అనుమతి ఇవ్వడానికి గల కారణం, అక్కడ వారిపై అన్యాయం జరుగుతుంది. అందుకే అనుమతించాడు. అయితే, ప్రస్తుత యుగం ఈ రకమైన జిహాద్‌కు పిలుపునిచ్చేది కాదు; మతం కోసం యుద్ధం జరగడం లేదు. ముస్లింలను అణచివేయడానికి వివిధ సాకులు చెప్తున్నారు. కాని మతం పేరు ప్రస్తావించడం లేదు. అల్లాహ్ మరియు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖురాన్ బోధనల ప్రచారంనే గొప్ప జిహాద్‌గా ప్రకటించారు. (ఫుర్కాన్:53)

కాబట్టి, ఇది ముస్లింల సాధారణ పరిస్థితి, దీని కారణంగా నేటికీ, ముస్లింలు ప్రపంచ జనాభాలో పావు వంతు కంటే తక్కువ.

మనం దీన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి మరియు మన బాధ్యతలను అర్థం చేసుకోవాలి. మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేశాము. వారితో బైఅత్ ఒప్పందాన్ని చేశాము. కావున మనం అల్లాహ్‌తో సంబంధాన్ని పెంచుకోవాలి, ఆయన బోధనలను నేర్చుకోవాలి మరియు ఈ సందేశాన్ని ప్రపంచానికి తెలియజేయాలి. ఇందుకు అనుగుణముగా మనం నడుచుకోవాలి.

నేను ప్రారంభంలో చెప్పినట్లుగా, కొంతమంది మంచి ఉద్దేశ్యాలతో పని చేస్తారు, కానీ వారికి తగినంత పరిజ్ఞానం ఉండదు, లేదా ఒక ప్రచారకర్తకు అల్లాహ్‌తో ఉండవలసినంత అనుబంధం వారికి ఉండదు. ఫలితంగా, వారు నిరాశ చెందుతారు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడా ప్రచారం చేయమని ఆదేశించారనే విషయాన్ని , అందుకు అవసరమైన ఆజ్ఞలు మరియు సూచనలను ఇచ్చారని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. ఈ విషయంలో అనేక కథనాలు అందుబాటులో ఉన్నాయి.

ఒక కథనం హజ్రత్ ఇబ్న్ అబ్బాస్ రజి ఉల్లేఖించారు. "ప్రజలతో వారి తెలివితేటలకు అనుగుణంగా మాట్లాడాలని మాకు ఆదేశించబడింది."

(కాంజ్‌లుల్-ఆమాల్, సంపుటి 5, హదీసులు 29268, మక్తబ దారుల్ కుతుబులల్-ఇల్మియా, బీరుట్, పేజీ. 105)

ఈ కథనంలో ముఖ్యమైన విషయం ఏమిటంటే, ప్రజలతో వారి విజ్ఞానం, తెలివితేటలు, స్వభావం మరియు వారి మతం ప్రకారం మాత్రమే మాట్లాడాలి.

ఉదాహరణకు, ఒకవేళ ముస్లింలకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రాకడ గురించి చెప్పాలనుకుంటే, వారికి ఖురాన్, హదీస్ మరియు వారి పండితుల పుస్తకాల ద్వారా తెలియజేయాలి.

ప్రచారం చేయు వారికి దైవ ప్రవక్త (స) సూచించిన మరో అంశం - ఇది సుదీర్ఘ కథనంలో భాగం.

అణచివేయబడిన వారి శాపం నుండి తనను తాను రక్షించుకోవాలి. తబ్లీగ్‌లో పాల్గొనే వారికి ఇది చాలా ముఖ్యమైన అంశం. వారి స్వంత నైతికత ఎల్లప్పుడూ ధర్మబద్ధంగా మరియు ఆదర్శప్రాయంగా ఉండాలి. మానవాళికి ఇవ్వబడిన హక్కుల ప్రమాణం అణచివేయబడిన వ్యక్తి యొక్క శాపానికి వారు ఎప్పుడూ గురికాకుండా ఉండాలి. పైగా అణచివేయబడిన వారి ప్రార్థనలను స్వీకరించేవారుగా ఉండాలి. వారు అలాంటి ప్రార్థనలను స్వీకరించేవారు అయినప్పుడే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారి ప్రయత్నాలలో శుభములను కల్పిస్తాడు. దైవ ప్రవక్త (స) ఇంకా ఇలా అన్నారు, "దాని నుండి తనను తాను రక్షించుకోవాలి, ఎందుకంటే అణచివేతకు గురైనవారికి మరియు అల్లాహ్‌కు మధ్య ఎటువంటి అడ్డంకి లేదు."

(సహీ-బుఖారీ, అనువాదం, సంపుటి 4, పేజీ 459, కితాబుల్-మజాలిమ్ వల్-గజబ్, బాబ్ అల్-ఇత్తికా' వా అల్-హాజర్ మిన్ దావతిల్-మజ్లుం, హదీసులు 2448, నూర్ ఫౌండేషన్)

ఈ విషయాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. నేను చదివిన సూక్తిలో ప్రస్తావించబడిన "మంచి ప్రబోధం" యొక్క అర్థాన్ని వివరిస్తూ, ఒకచోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా పేర్కొన్నారు: "విజ్ఞానం మరియు మంచి ప్రబోధంతో తప్పుడు ఆరోపణలను ఖండించడం దేవుడు మనపై విధిగా ఉంచాడు. ప్రత్యర్థులకు సమాధానం ఇస్తున్నప్పుడు నేను ఎప్పుడూ మర్యాద మరియు సున్నితత్వంను కోల్పోలేదని దేవునికి తెలుసు." అనగా ఎల్లప్పుడూ సున్నితత్వంతో వ్యవహరించారు. తాను సున్నితంగా మరియు మర్యాదగా స్పందిస్తానని హుజూర్ (అ) తమ సొంత పరిస్థితిని పేర్కొన్నారు. ఇది ఎల్లప్పుడూ వారు పాటించే సూత్రం, మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అందుకు సాక్షి. "నేను ఎల్లప్పుడూ మృదువైన మరియు మర్యాదపూర్వకమైన పదాలను ఉపయోగిస్తాను."

కాబట్టి, మనం అవలంబించాల్సిన ప్రచార పద్ధతి ఇదే. కొంత మంది కోపంనకు గురై ప్రత్యర్థుల భాషను ఉపయోగించడం ప్రారంభిస్తారు. మన బోధన నైతికత పరిమితుల్లోనే ఉండాలనే విషయాన్ని వారు ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. వారి వద్ద ఆధారపూరిత వాదనలు ఉండవు, అందుకే వారు అసభ్యకరమైన భాషను ఉపయోగిస్తారు. అయితే, మనం కూడా అసభ్యకరమైన భాషను ఉపయోగిస్తే, మన వద్ద కూడా ఆధారములు లేవని అర్థం.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ కఠినంగా మాట్లాడారని కొందరు అంటున్నారు. మొదట, నేను చెప్పినట్లుగా, వారు కఠినంగా వ్యవహరించ లేదు. వారు కఠినంగా మాట్లాడిన సందర్భాన్ని గురించి ఇలాతెలిపారు. "ప్రత్యర్థుల నుండి వచ్చిన అత్యంత కఠినమైన మరియు రాజద్రోహ పూరిత పదాలు వచ్చిన సందర్భాలలో మాత్రమే నేను కొంతవరకు వివేకవంతమైన కఠినత్వాన్ని ఆశ్రయించవలసి వస్తుంది, తద్వారా నా తోటి ముస్లింలు వాటివలన కొంత ఓదార్పును పొందగలరు మరియు తమ భయంకరమైన కోపాన్ని అణచివేసుకోగలరు'' ఇక్కడ కూడ వారిది స్వచ్ఛమైన సంకల్పమే. "ఈ కఠినత్వం ఏదైనా స్వార్థపూరిత అభిరుచి లేదా రెచ్చగొట్టడం వల్ల కాదు, కానీ పూర్తిగా ఈ సూక్తికి అనగా వాజాదిల్ హుం బిల్లతి హియఅహ్‌సను అనుగుణంగా ఒక వ్యూహంగా ఉపయోగించబడింది." నేను చూపిన కఠినత్వం నా వ్యక్తిగత దురుద్దేశం వల్ల కాదు. ఇది కేవలం ఒక గుణపాఠం చెప్పడానికి మరియు త్వరగా కోపానికి గురి అయ్యే ముస్లింల నిరాశను తగ్గించడంలో సహాయపడటానికి మాత్రమే. ఒకవేళ నేను సమాధానం ఇచ్చినచో , ముస్లింలు త్వరగా భావోద్వేగాలకు గురికారు. ఎలాంటి అల్లరులకు పాల్పడరు. మరల ఇలా తెలిపారు. "అది కూడా ప్రత్యర్థులు'' దైవదూషణ, అవమానం మరియు దుర్వినియోగం అన్ని హద్దులను దాటినప్పుడు మాత్రమే కఠినముగా సమాధానం ఇవ్వడం జరిగింది. ఎక్కడైన నేను కఠినముగా వ్రాసినట్లు కనిపించినచో అందుకు కారణం, అక్కడ తీవ్రముగా విమర్శిస్తున్నారు. వారుఇస్లాం మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను "దూషించడం, అవమానించడం, దుర్భషలాడడం వంటివి హద్దులు మీరినప్పుడు మాత్రమే" వ్రాయడం జరిగింది. వారు హద్దులు మీరి ప్రవర్తించడం వలనే నేను వారితో కఠినముగా వ్యవహరించాను. మరల ఇలా తెలిపారు. "వారు మన నాయకుడు మరియు యజమాని - సృష్టి అధిపతి,

సృష్టి కిరీటం – పై అసభ్యకరమైన మరియు విద్వేషపూరిత పదాలను ఉపయోగించారు, అవి శాంతిభద్రతలకు భంగం వాటిల్లే పరిస్థితికి దారితీసే అవకాశం ఉంది. అటువంటి పరిస్థితులలో నేను ఈ వ్యూహాన్ని ఉపయోగించాను."

**(అల్–బలాగ్, రూహాని ఖజాయిన్ వాల్యూమ్. 13, పేజీ. 385)**

కాబట్టి, వారు (అ) తమ వివిధ రచనలలో, వాస్తవానికి తన జమాత్ సభ్యులను కఠినమైన భాషను ఉపయోగించకుండా నిషేధించారు. కొన్ని చోట్ల నేను అట్టి పదాలను కొన్ని తప్పనిసరి పరిస్థితులకు అనుగుణముగా ఉపయోగించవలసి వచ్చింది. కాని, జమాత్ సభ్యులమైన మనం ఎల్లప్పుడూ మృదువుగా మాట్లాడాలని మరియు ఎప్పుడూ కఠినమైన భాషను ఉపయోగించకూడదని వారు (అ) హెచ్చరించారు. వాస్తవానికి, ప్రత్యర్థుల వలె అసభ్యకరమైన మరియు దుర్వినియోగమైన భాషను ఉపయోగించకుండా, వారి స్వంత చరిత్రలోని కొన్ని అంశాలను వారు (అ) బహిర్గతం చేశారని సూచిస్తుంది.

మరల వారు (అ) ఈ సూక్తిని వ్యాఖ్యానాన్ని ప్రస్తుతిస్తూ, ఇలా పేర్కొన్నారు: " మనం కోసం పవిత్ర ఖురాన్‌లో ఈ క్రింది ఆజ్ఞ ఉంది. వలా తుజాదిలూ అహ్‌లల్ కితాబి ఇల్లా బిల్లతి హియ అహ్‌సను. ఇది అన్‌కబూత్‌కు చెందిన సూక్తి. దీని అర్థమేమనగా, అహ్‌లే కితాబ్ వ్యక్తులతో ఉత్తమమైన ఆధారాలతో కాకుండా, (స్వీయముగా ) వాదించకండి." మరల ఇలా తెలిపారు "మరొక సందర్భంలో, దేవుడు ఇలా ఆజ్ఞాపించాడు. ఉద్‌ఊ ఇలా సబీలిరబ్బిక బిల్ హిక్‌మతి వల్ మౌఇజతిల్ హసనతి వాజాదిల్ హుం బిల్లతి హియ అహ్‌సను."దీనర్థం, క్రైస్తవులతో మంచితనంతో మరియు ప్రయోజనకరంగా నిరూపించబడే పద్ధతిలో సంభాషించాలి. విజ్ఞానం మరియు నిజాయితీగల సలహాతో గుర్తించబడిన పద్ధతిని అవలంబించడం, అది వారికి నిజంగా ప్రయోజనం చేకూర్చే విధంగా ఉంటుంది." ఈ విధానమే అన్ని మతాల వారికి, ప్రచారకులకు వర్తిస్తుంది. వారు యూదులు, క్రైస్తవులు, హిందువులు లేదా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను తిరస్కరించిన నేటి ముస్లింలు అయినా, అన్ని రకాల మత నేపథ్యాల నుండి వచ్చిన ప్రజలతో మాట్లాడే మన విధానంలో కూడా ఇదే పద్ధతి ప్రతిబింబించాలి. తెలివైన మరియు మర్యాద పూర్వకంగా ఆహ్వానించే విధానాన్ని ఉపయోగించాలి. మరల ఇలా తెలిపారు. "కానీ ఈ మార్గం – మనం ప్రభుత్వ మద్దతుతో, లేదా నవూజు బిల్లాహ్ రెచ్చగొట్టడాన్ని వ్యక్తపరచడం – ఇది (తప్పు మరియు) మన నిజమైన లక్ష్యానికి ప్రతికూలమైనది. ఇవి కేవలం ప్రాపంచిక సంఘర్షణలు మరియు కలహాల వ్యూహాలు. నిజమైన ముస్లింలు మరియు ఇస్లామిక్ బోధనలతో లోతుగా పరిచయం ఉన్నవారు వాటిని అస్సలు ఇష్టపడరు, ఎందుకంటే మానవాళి మార్గదర్శకత్వానికి నిజంగా అనుకూలమైన పరిస్థితులు వాటి ద్వారా ఎప్పటికీ తీసుకురాబడవు."

**(కితాబుల్ బారియా, రూహాని ఖజాయిన్, వాల్యూమ్. 13, పేజీలు. 317-318)**

తఫ్సీర్–ఎ–కబీర్‌లో, హ్రజత్ ముస్లేహ్–ఎ–మౌవూద్ రజి కూడా ఈ సూక్తిని ఉద్‌ఊ ఇలా సబీలి రబ్బిక బిల్ హిక్‌మతి ఇలా విశదీకరించారు: వారు విజ్ఞానం యొక్క అర్థాన్ని నిఘంటువు పరంగా, వివిధ నిఘంటువుల ఆధారంగా వివరించారు. ఇలా తెలిపారు. వివేకం అనగా మృదుత్వంఅని చెప్పవచ్చును. అనగా హేతుబద్ధంగా మరియు మృదువుగా మాట్లాడటం. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఇలా అన్నాడు. ఈ విధంగా వ్యవహరించని వ్యక్తి త్వరగా కోపానికి మరియు భావోద్వేగానికి గురవుతాడు కాబట్టి, వారు ఎప్పటికీ మరొక వ్యక్తికి ఏమీ తెలియజేయలేరు.

అదే విధంగా, వివేకంకు మరొక అర్థం ప్రవక్తత్వం. దీని దృష్ట్యా, ఈ సూక్తి యొక్క అర్థం "దైవిక వాక్కును ఉపయోగించి విశ్వాసం వైపు పిలవడం". కాబట్టి, అల్లాహ్ తాలా సూక్తుల ఆధారంగా, పవిత్ర ఖురాన్ పేర్కొన్న వాదనలను మాత్రమే ప్రస్తావించాలి. అంతేగాని స్వయంగా సృష్టించే వ్యర్థమైన వాదనలను ప్రస్తుతించకూడదు. వారు రజి ఎంతో ఆకాంక్షతొ ఇలా తెలిపారు. ఒకవేళ ముస్లింలు ఈ సూత్రాన్ని అర్థం చేసుకుంటే, వారు యూదు మతం మరియు క్రైస్తవ మతాన్ని అధిగమించేవారు. మన ఏకైక ఆయుధం పవిత్ర ఖురాన్, దీని గురించి సర్వశక్తి మంతుడైన అల్లాహ్ ఇలా పేర్కొన్నాడు. వజాహిదు హుం బిహి ఈ (ఖురాన్) అనే ఖడ్గాన్ని చేతపట్టుకోని జిహాద్‌కోసం బయలుదేరండి. కానీ విచారకరమైన విషయం ఏమనగా, నేడు, ముస్లింలు లేదా సంపన్న ముస్లిం దేశాలు అన్ని రకాల ప్రాపంచిక సామాగ్రిని కలిగి ఉన్నారు. కాని వారి వద్ద లేని ఆయుదం ఏమిటనగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తీసుకోమని ఆదేశించిన ఈ "ఖడ్గం" మాత్రమే లేదు. అంటే సందేశాన్ని ప్రచారం చేయడానికి పవిత్ర ఖురాన్ వాదనలతో ముందుకు సాగడం. చమురు సంపదను కలిగి ఉన్నారు మరియు లెక్కలేనన్ని వ్యాపారాలను నిర్వహించే అనేక ముస్లిం దేశాలు ఉన్నాయి. 54 ముస్లిం దేశాలు ఉన్నాయి, కానీ ఇస్లాం బోధనలతో చేయవలసిన జిహాద్‌ను వారు ఆ విధంగా చేయలేదు.

మరల వారు రజి హిక్మత్ యొక్క మరొక అర్థంను అజ్ఞానం నుండి నిరోధించడం అని కూడా పేర్కొన్నారు.

దీని వెలుగులో, ఆ సూక్తి యొక్క అర్థమేమనగా, "మీరు అవతలి వ్యక్తి అర్థం చేసుకోగలిగే విధంగా మాట్లాడాలి, మరియు వారి అపార్థాన్ని తొలగించాలి." మరో మాటలో చెప్పాలంటే, ప్రసంగం అజ్ఞానాన్ని నిర్మూలించే విధంగా ఉండాలి మరియు ప్రసంగించే వ్యక్తి అర్థం చేసుకోగలిగే విధంగా ఉండాలి. అందువలన, ఇది ఒక హదీసులో నమోదు చేయబడింది: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ప్రజలతో వారి అవగాహన మరియు తెలివితేటల స్థాయికి అనుగుణంగా మాట్లాడగలరు." ఈ కథనం గురించి నేను ఇంతకు ముందే చెప్పాను. కొంతమంది ఉపన్యాసం ఇచ్చేటప్పుడు, ఇతరులను ఆకట్టుకోవడానికి సంక్లిష్టమైన పదాలు మరియు పరిభాషను ఉపయోగిస్తారు. ఇటువంటి ప్రసంగాలు అజ్ఞానులను ఆశ్చర్యపరుస్తాయి, కానీ అలాంటి ప్రసంగాల వల్ల ఎవరికీ ప్రయోజనం ఉండదు. ఇక్కడ కూడా ఇదే జరుగుతుంది. మనం అహ్మదీలు కాని వారితో లేదా కొన్నిసార్లు కొంతమంది పండితులతో మాట్లాడినప్పుడు, వారు కూడా ఈ శైలిని అవలంబిస్తారు; కానీ మనం ఇలా మాట్లాడితే, అవి ప్రయోజనం పొందుతాయా లేదా అనేది అస్పష్టంగా ఉంటుంది, కానీ సాధారణ ప్రజలు చెప్పే దాని సారాంశాన్ని గ్రహించడంలో ఖచ్చితంగా విఫలమవుతారు. వారు సంక్లిష్టమైన పదాలను ఉపయోగించడంలో మునిగిపోతారు. విషయాలను సరళమైన భాషలో వివరించినప్పుడు, శ్రోతలలో, సరళమైన ప్రసంగం ద్వారా, విషయాన్ని అర్థం చేసుకునే చాలా మంది ఉండవచ్చు మరియు అలాంటి పరిభాషలను ఉపయోగించడంలో మునిగి ఉన్నవారి మాట వినడానికి బదులుగా, వారు మీ మాట వినడానికి మరియు ఎక్కువ శ్రద్ధ చూపడానికి ఇష్టపడవచ్చు.

మరల వారు (రజి) ఇలా పేర్కొన్నారు, సత్యానికి అనుగుణంగా మాట్లాడటాన్ని హిక్మత్ అని కూడా పిలుస్తారు. ఇది కూడా నిఘంటువులో నమోదు చేయబడింది. దీని అర్థం ప్రకారం, సత్యమైనది మరియు వాస్తవికతకు అనుగుణంగా ఉన్న విషయాన్ని మాట్లాడవలెను. కొందరు మేము ప్రజలను నిజమైన మతం వైపు పిలుస్తున్నామని నమ్ముతూనే, తప్పుడు విషయాలను కూడా జోడిస్తారు.

కొన్నిసార్లు, ప్రజలు తమ ప్రచారంలో అతిశయోక్తిని ఉపయోగిస్తారు, అయితే తబ్లీగ్‌లో అతిశయోక్తి అవసరం లేదు. పవిత్ర ఖురాన్ బోధనలను తమ ముందు ఉంచుకోవాలి, అహ్‌దీస్‌లను మరియు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రచనలను గుర్తుంచుకోవాలి, ఆపై ప్రచారానికి వెళ్లాలి. ఆ తర్వాత, వారు ఆ విషయాన్ని అల్లాహ్‌కు వదిలివేయాలి.

తప్పుడు విషయాలను ప్రస్తుతించడం తప్పు అని హ్రజత్ ముస్లెహ్–ఎ–మౌవూద్ రజి అన్నారు. ప్రత్యర్థిని ఎదుర్కొనేటప్పుడు, నిజమైన వాటినే చెప్పండి. ఇతరులకు మార్గదర్శకత్వం ఇస్తున్నప్పుడు, మీరే తప్పుదారి పట్టకండి. ఈ విషయాన్నే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఇలా తెలిపాడు.

లా యజుర్రుకుం మన్ జల్ల ఇజాహ్ తదైతుం. (మాయిదా:106)

అంటే, మీరు మార్గదర్శకత్వంలో స్థిరంగా ఉంటే, మరొకరు దారి తప్పుతారో లేదో చింతించకండి; మరొకరి తప్పుదారి మీకు ఏ విధంగానూ హాని కలిగించదు. మిమ్మల్ని మీరు జాగ్రత్తగా చూసుకోండి. అంటే, మీరు మరొకరికి మార్గనిర్దేశం చేస్తారనే అభిప్రాయంతో పాపం లేదా తప్పు చేసే ఏ చర్యను చేయవద్దు. మీ స్వంత మార్గదర్శకత్వం మరియు మరొకరి మార్గదర్శకత్వం ఘర్షణకు గురైనప్పుడు, అలాంటి సమయంలో మీ స్వంత మార్గదర్శకత్వాన్ని కాపాడుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వండి మరియు మరొకరి మార్గదర్శకత్వాన్ని దేవునికి వదిలివేయండి, ఎందుకంటే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఒక విశ్వాసి అవిశ్వాసిగా మరియు అవిశ్వాసి విశ్వాసిగా మారాలని కోరుకోడు. ఆయన స్వయంగా ఇతరులకు మార్గదర్శకత్వం ఇవ్వాలని కోరుకుంటాడు.

మరల, నిఘంటువుల ఆధారంగా హిక్మత్ అనే పదాన్ని మరింత వివరిస్తూ, హ్రజత్ ముస్లేహ్–ఎ–మౌవూద్ రజి ఇలా తెలిపారు.

హిక్మత్ అనేది సమయం మరియు సందర్భం ప్రకారం తగిన ప్రసంగాన్ని కూడా సూచిస్తుంది. ఈ అర్థం ప్రకారం, ఒకరు ప్రచారం చేస్తున్నప్పుడు, ఆ క్షణానికి తగిన విధంగా మాట్లాడాలని ఈ సూక్తి సూచిస్తుంది. కొన్ని వాదనల ద్వారా, ప్రత్యర్థి రెచ్చగొట్టబడి కోపంగా మారే ప్రమాదం ఉంటే, మరియు అలాంటి స్థితిలో అతను మీ మాటలను వినని ప్రమాదం ఉంటే, మీరు అతన్ని అనవసరంగా రెచ్చగొట్టడం సముచితం కాదు. అతను ప్రశాంతంగా వినగలిగే ఇతర వాదనలను అతని ముందు ప్రదర్శించండి. మరో మాటలో చెప్పాలంటే, మాట్లాడే ముందు, ముందుగా అవతలి వ్యక్తి స్వభావాన్ని అంచనా వేయండి. మీరు వారిని అనవసరంగా రెచ్చగొడితే, అలాంటి ప్రచారంలో ఎటువంటి ప్రయోజనం ఉండదు. కేవలం ఒకరి స్వంత గొప్పతనాన్ని ప్రకటించుకోవడం మరియు ఎటువంటి వాదనను సమర్పించకుండానే "మేము సత్యవంతులం, హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యవంతులు, ఇస్లాం సత్యం, మరియు ఆc హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం

మానవాళి అందరికీ ప్రవక్త" అని చెప్పడం ఆందోళనను కలిగిస్తుంది. ఈ విషయాల అర్థాన్ని ప్రజలు కూడా గ్రహించేలా విజ్ఞానంతో మాట్లాడండి.

మొత్తానికి ఇది సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కొన్ని మాటలలో, బోధన యొక్క అన్ని ప్రాథమిక సూత్రాలను నిర్దేశించిన గొప్ప గొప్పతనం. నిజానికి, బోధకులుగా మనం స్వీకరించి, ఆచరిస్తే, - ఇన్షా-అల్లాహ్ - మనల్ని విజయానికి నడిపించే పద్ధతి ఇదే.

"మంచి ప్రబోధం" అనేది హృదయాలను మృదువుగా చేసే మరియు వారిపై లోతైన ముద్ర వేసే ప్రసంగాన్ని సూచిస్తుంది. ఈ ఆదేశం ద్వారా, ముస్లింలకు కేవలం నామమాత్రపు వాదన సరిపోదని నిర్దేశించబడింది.

నేడు, ఇస్లాం యొక్క ఈ సందేశాన్ని ప్రపంచానికి తెలియజేయడం అహ్మదీయ ముస్లిం జమాత్ బాధ్యత. చర్చలో నిమగ్నమైన ఎవరైనా, అది ప్రత్యర్థితో అయినా లేదా ప్రతిరూపంతో అయినా, మతం కేవలం నామమాత్రపు వాదనతో కూడుకున్నది కాదని, ఉపదేశానికి వివిధ అంశాలు ఉన్నాయని అర్థం చేసుకోవాలి. ఇంకా, భావాలను ఆకర్షించే ప్రసంగాన్ని కూడా ఉపయోగించాలని ఆదేశించబడింది, అయితే జ్ఞానం మరియు "మంచి ఉపదేశం" ఎల్లప్పుడూ సమగ్రంగా ఉండాలి. "మౌఇజతిల్ హసనా" అనే పదాన్ని ఉపయోగించడం ద్వారా, తప్పుడు ఉత్సాహాన్ని ప్రేరేపించ కూడదని స్పష్టం చేయబడింది, ఎందుకంటే మన కాలంలో అజ్ఞానులైన మతాధి కారులు ప్రజలను నీతికి వ్యతిరేకంగా అన్యాయంగా రెచ్చగొడుతున్నారు. మరల "వజాదిల్‌హుం బిల్లతి హియ అహ్సను " అని పేర్కొని ఇలా తెలిపాడు. అనగా వారితో ఉత్తమమైన రీతిలో వాదించండి." చర్చలో పాల్గొనేటప్పుడు కూడా, అందుబాటులో ఉన్న వివిధ వాదనలలో, బలమైన వాదనను పునాదిగా మరియు కేంద్ర బిందువుగా చేసుకోవాలి. ఆపై అన్ని ఇతర వాదనలను దానికి లోబడి ఉంచుకోవాలి. ఎందుకంటే ఒక మద్దతు వాదన కూలిపోతే, అది ప్రధాన వాదనను బలహీనపరచదు; అయితే కేంద్ర వాదన బలహీనంగా ఉంటే, బలమైన మద్దతు వాదనలు కూడా ప్రయోజనం లేకుండా పోతాయి.

మరల సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఇలా ప్రకటిస్తున్నాడు:

ఇన్న రబ్బక హువ అఅలము బిమన్ జల్ల అన్ సబీలిహీ వ హువ అఅలము బిల్ ముహ్తదీన్. అనగా "నిశ్చయంగా, మీ ప్రభువుకు తన మార్గం నుండి ఎవరు తప్పిపోయారో బాగా తెలుసు; మరియు సక్రమ మార్గంలో ఉన్నవారిని అయన బాగుగా ఎరుగును." దీని ద్వారా, మీరు ఉత్తమ పద్ధతిలో బోధించడం కొనసాగించాలని స్పష్టం చేయబడింది; అయినప్పటికీ ప్రజలు అంగీకరించకపోతే, మీకు ఎలా బోధించాలో తెలియదని ఆలోచిస్తూ మీరు నిరాశ చెందకూడదు. మీ బోధనలో ఎటువంటి లోపం ఉండకపోవచ్చు, కానీ వినే వ్యక్తి హృదయం అతని పాపాల కారణంగా తుప్పు పట్టి ఉండవచ్చును. కావున సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అతనికి మార్గదర్శకత్వం యొక్క తలుపును తెరవడు. మొత్తానికి ప్రచారంలో పూర్తిగా నిమగ్నమై ఉండాలి; ఇది ముఖ్యమైన విషయం. సందేశాన్ని అందించే ప్రక్రియను కొనసాగించడమే మన కర్తవ్యం, అయితే ఫలితాలను పొందడం మరియు హృదయాలలో ఆమోదాన్ని సృష్టించడం సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క పని.

(తఫ్సీర్-ఎ-కబీర్, వాల్యూమ్. 4, పేజీలు 271-274)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: "ముస్లిం మతాధికారులు మరియు పండితులు అని పిలవబడే చాలా మంది మిద్దెలపై నిలబడి ఇతరులను ఉద్దేశిస్తూ, తమను తాము దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఇతర ప్రవక్తల వారసుల ప్రతినిధులు అని వారు ప్రజలకు చెప్పుకుంటూ ప్రసంగిస్తుంటారు. వారు అహంకారాన్ని నివారించాలని మరియు చెడు పనుల నుండి తమను తాము రక్షించుకోవాలని ప్రజలను ప్రోత్సహిస్తారు, కానీ వారి మాటలు మీపై ఎంతవరకు ప్రభావం చూపుతాయో దాని ద్వారా వారి స్వంత చర్యలు మరియు ప్రవర్తన యొక్క నాణ్యతను అంచనా వేయవచ్చు." స్వభావరీత్యా భక్తిపరులైన వారు అలాంటి వ్యక్తులచే ఎప్పటికీ ప్రభావితం చేయబడరు. ఆ మతాధికారుల బోధన మీ హృదయంపై ఎటువంటి ప్రభావం చూపకపోతే, మీరు మీ స్వంత స్థితిని కూడా అంచనా వేయాలి. మీరు అదే విధంగా మాట్లాడితే, మీ ప్రసంగం ఎలాంటి ప్రభావాన్ని చూపుతుంది? మిమ్మల్ని మీరు అంచనా వేసుకోవడానికి దీనిని ఉపయోగించవచ్చు: మీరు ప్రచారం చేయుటకు ముందు, మొదట మీ స్వంత చర్యలను సంస్కరించుకుని దేవునితో సంబంధాన్ని ఏర్పరచుకోవాలి. మీరు దీన్ని సాధించినప్పుడు మాత్రమే మీ బోధన సరైనది, విజయవంతమైనది మరియు ఫలవంతమైనది అవుతుంది. హుజూర్ (అ) ఇలా తెలిపారు. ....."ఈ వ్యక్తులు కూడా క్రియా శక్తిని కలిగి ఉండి, వారు ఇతరులకు బోధించే విషయాలను మొదట ఆచరించినచో, ఖురాన్ లిమా తకూలూన మాలా తఫ్అలూన్ అనగా మీరు చేయనిది ఎందుకు చెబుతారు? అని చెప్పాల్సిన అవసరం ఏమిటి. లిమా తకూలూన మాలా తఫ్అలూన్ అనగా మీరు చేయనిది ఎందుకు చెబుతారు? అని చెప్పాల్సిన అవసరం ఏమిటి. "ఈ సూక్తి ప్రపంచంలో ఇతరులకు ఇచ్చే సలహా ప్రకారం ప్రవర్తించని వ్యక్తులు ఎల్లప్పుడూ ఉన్నారని నిరూపిస్తుంది. అలాంటి వ్యక్తులు ఈ రోజు కూడా ఉన్నారు మరియు భవిష్యత్తులో కూడా ఉంటారు." అందువల్ల, ప్రచారం చేసేటప్పుడు కొన్నిసార్లు తమ వాదనలతో ఒప్పించే వ్యక్తులు ఉంటారని ఇది రుజువు, కానీ వారి ఆచరణాత్మక ఉదాహరణలను గమనించినప్పుడు, అదే వ్యక్తులు దూరంగా ఉంటారు. అయితే, మీరు ప్రచారం చేయాలనుకుంటే, మీ మాటలు మరియు చర్యలు సరిపోలు తున్నాయని నిర్ధారించుకోండి. అప్పుడే మీ ప్రచారం ఫలాలను ఇస్తుంది మరియు ఆశీర్వదించబడుతుంది.

మరల హుజూర్ (అ) ఇలా తెలిపారు: ..... "నా మాటలను జాగ్రత్తగా వినండి మరియు ఒక వ్యక్తి యొక్క ప్రసంగం నిజాయితీగల హృదయం నుండి ఉద్భవించకపోతే మరియు దానికి క్రియా శక్తి లేకుంటే అది ఇతరులను ఎప్పటికీ ప్రభావితం చేయదని బాగా గుర్తుంచుకోండి. దీని ద్వారనే మన ప్రియ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్యత బహిర్గతమవుతుంది. ఎందుకనగా ప్రవక్త (స)కు దక్కిన విజయం, చూపిన మనో ప్రభావం" అనగా లభించిన విజయం, మనస్సులో ఉద్భవింపజేసిన ప్రభావంను చూసినచో "ఆదాము సంతాన చరిత్రలో అసమానమైనది. దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) మాటలు మరియు చర్యల మధ్య పరిపూర్ణ సామరస్యం ఉన్నందున ఇదంతా సాధించబడింది. "

(మాల్ఫుజాత్ వాల్యూమ్. 1, పేజీలు 67-68)

కాబట్టి, మనం సందేశాన్ని ప్రచారం చేయాలనుకున్నచో మరియు సందేశాన్ని అందించాలనుకున్నచో, మనం ఈ పద్ధతినే అవలంబించాలి. మనం దైవ ప్రవక్త (స) బోధనలపై చర్య తీసుకోవాలి మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌తో ప్రత్యేక బంధాన్ని ఏర్పరచుకోవాలి.

మరల ఈ సూక్తిని అనగా లిమా తఖూలూన మాలా తఫ్అలూన్ అనే సూక్తిని మరింత వివరిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరొకచోట ఇలా తెలిపారు. "ఒక విశ్వాసి ద్వంద్వంగా వ్యవహరించకూడదు. ఎల్లప్పుడూ మీ మాటలు మరియు చర్యలను క్రమంలో ఉంచుకోండి మరియు రెండింటిలోనూ సామరస్యాన్ని ప్రదర్శించండి. సహచరులు వారి స్వంత జీవితాల్లో వ్యక్త పర్చినట్లే, మీరు కూడా వారి అడుగుజాడలను అనుసరించాలి మరియు సత్యం మరియు విధేయత యొక్క ఉదాహరణలను ప్రదర్శించాలి. అప్పుడే మీ ప్రచార ప్రయత్నాలు ఆశీర్వదించబడతాయి."

(మాల్ఫుజాత్, వాల్యూమ్. 1, పేజీ. 374)

కావున నేడు నా వద్ద ఆధునిక మీడియా అందుబాటులో ఉన్నది. కావున ప్రభావవంతమైన ప్రచారాన్ని చేస్తాను అని భావించడం వల్ల నిజమైన ఫలితాలు రావు. మరల హుజూర్ (అ) "వ జాదిల్ హుం బిల్లతి హియ అహ్సను" ను విశ్లేషిస్తూ మరొక చోట ఇలా తెలిపారు. ఎవరికైన ఉపదేశించాలనుకున్నచో అట్టి వ్యక్తికి మాటల ద్వారా ఉపదేశం ఇవ్వాలి. (మాటలతో సలహా ఇవ్వడం ముఖ్యం.) అదే సందేశం, ఒక విధంగా వ్యక్తీకరించబడినప్పుడు, ఒక వ్యక్తిని శత్రువుగా మరియు మరొక విధంగా తెలియజేయబడినప్పుడు, అతన్ని స్నేహితుడిగా మార్చగలదు. (పదాలు ఒకేలా ఉండవచ్చు మరియు సందేశం ఒకేలా ఉండవచ్చు, కానీ ఒక నిర్దిష్ట పద్ధతిలో అందిస్తే, అవి శత్రుత్వాన్ని సృష్టించగలవు, అయితే సౌమ్యతతో వ్యక్తీకరించబడినప్పుడు, అది స్నేహాన్ని పెంపొందిస్తుంది.) కాబట్టి, మీరు "వ జాదిల్ హుం బిల్లతి హియ అహ్సను" అనగా 'ఉత్తమమైన రీతిలో వారితో చర్చించండి' అనే దానికి అనుగుణంగా ప్రవర్తించండి. ఖచ్చితంగా ఈ రకమైన ప్రసంగ శైలికే దేవుడు 'జ్ఞానం' అని పేరు పెట్టాడు. అందుకే, ఆయన యూతిల్ హిక్మత మన్‌య్యషాఉ అని తెలిపాడు. "

(మాల్ఫుజాత్, వాల్యూమ్. 5, పేజీ. 127, ప్రచురణ 1984)

అనగా "ఆయన తనకు నచ్చిన వారికి జ్ఞానాన్ని ప్రసాదిస్తాడు." మరల హుజూర్ (అ) ఇలా తెలిపారు. "ఇస్లాంను రక్షించడానికి మరియు దాని సత్యాన్ని వ్యక్తపరచడానికి, మీరు ఆదర్శప్రాయమైన నిజమైన ముస్లింలుగా మారడం అత్యంత ముఖ్యమైన అంశం."

(మాల్ఫుజత్ వాల్యూమ్. 8, పేజీ. 323, ప్రచురణ 1984)

ఇది మొదటి మరియు అత్యంత ముఖ్యమైన అంశం. మేము సందేశాన్ని చేరవేశాము లేదా తెలియజేసాము అని చెప్పడంలో ఎటువంటి అర్హత లేదు. సందేశాన్ని అందజేయడంతో పాటు, మనలో మనం ఎలాంటి పరివర్తనను తీసుకువచ్చామో కూడా చూడాలి. సందేశాన్ని అందజేయడం సరిపోదు, లేదా మనం అహ్మదీయులం అని, లేదా మనం సందేశాన్ని తెలియజేసాము అని లేదా ప్రచారం చేయు వారిలో మన పేర్లు జాబితా చేయబడ్డాయని గర్వపడకూడదు - కాదు. హుజూర్ (అ) ఇలా తెలిపారు. మొదటి మరియు అతి ముఖ్యమైన అంశం ఏమిటంటే మీరు నిజమైన ముస్లింల సజీవ ఉదాహరణలుగా మారాలి అని చెప్పారు. రెండవ అంశం ఏమిటంటే

మీరు దాని అందాలను మరియు గొప్పతనాన్ని ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చేయాలి. నిజానికి, మీరు అలాంటి ఉదాహరణలుగా మారినప్పుడు, సందేశాన్ని వ్యాప్తి చేయండి. ఆ తర్వాత, మీరు విప్లవాత్మక మార్పులను చూస్తారు; ధనవంతులు కూడా ఎప్పటికీ తీసుకురాలేని విప్లవాత్మక మార్పులు మీ ద్వారా వస్తాయి.

కొన్ని రోజులు ప్రచారం చేసి, ఫలితాలు కనిపించడం లేదని ఫిర్యాదు చేసే వారి గురించి, హుజూర్ (అ) ఇలా అన్నారు: "మీరు మాట్లాడే ముందు ఆలోచించి ఉపయోగకరమైన విషయాలను సంక్షిప్తంగా చెప్పండి. సుదీర్ఘ వాదనలు ప్రయోజనం కలిగించవు. కొన్నిసార్లు ఒక వ్యక్తి చెవిలోకి నేరుగా వెళ్లే విధంగా క్లుప్తంగా చెప్పండి, ఆపై మళ్ళీ అవకాశం వస్తే, మళ్ళీ చెప్పండి (ఇది నిరంతరం కొనసాగించవలసిన మార్గం). "మొత్తానికి, సందేశాన్ని నెమ్మదిగా మరియు స్థిరంగా అందించడం కొనసాగించాలి మరియు మీరు ఈ క్రమంలో అలసిపోకూడదు." ఇది మన పని ఎప్పుడూ అలసిపోకూడదు. మనం ఒక శిబిరం లేదా ఒక రోజు స్టాల్ ఏర్పాటు చేసి, కొంచెం ప్రచారం చేసి, ఆ తర్వాత పని పూర్తయిందని భావించకూడదు. ఎందుకనగా "ఈ రోజుల్లో, అల్లాహ్ పట్ల ప్రేమ మరియు ఆయనతో సంబంధం ఏర్పర్చుకోవడాన్ని ప్రజలు పిచ్చితనానికి చిహ్నంగా భావిస్తారు. హుజూర్ (అ) ఇలా తెలిపారు: నేటి కాలంలో ప్రజలు అల్లాహ్‌తో సంబంధాన్ని పెంచుకోవడాన్ని పిచ్చిపట్టడంగా భావిస్తుంటారు. ఒకవేళ సహచరులు ఈ రోజుల్లో ఉంటే, ప్రజలు వారిని పిచ్చివాళ్ళు అని పిలిచేవారు, ఈ ప్రజలను వారిని అవిశ్వాసులుగా భావించేవారు. రాత్రింభవళ్ళు అనవసరమైన మాటలతో, అన్ని రకాల అజాగ్రత్తలలో మునిగిపోయి, ప్రాపంచిక వ్యవహారాలలో మునిగిపోయినచో మనస్సు కఠినం అవుతుంది. ప్రచారం ప్రభావం చూపడానికి సమయం పడుతుంది."

నేడు ప్రపంచంలో అనేక మంది ప్రాపంచికతలో మునిగిపోయినవారు ఉన్నారు. ఆ కాలంలో అనగా హుజూర్ ('అ) పేర్కొంటున్న కాలంలో ప్రపంచం భౌతికవాదంలో మునిగిపోయింది. ప్రాపంచిక ఆందోళనలలో మునిగిపోయిన వ్యక్తులను ప్రభావితం చేయడం కష్టం. కాబట్టి, ఈ మతాధికారితో లేదా ఆ పండితుడితో వాదించి, చర్చ ద్వారా అతనిని ఒప్పించడమే, ఆరోపణలు చేసేవారికి లేదా వాదించేవారికి ఇస్లాంను బోధించడం మా ఉద్దేశ్యం అని అనుకోకండి. మన ఉద్దేశం ఇస్లాం యొక్క నిజమైన సందేశం ప్రపంచానికి చేరవేయడం మరియు ఈ యుగంలో, అవతరించవలసిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించారు అని ప్రపంచానికి తెలియజేయడం మన లక్ష్యం. మనం దీని కోసం కృషి చేయాలి, అంతులేని వాదనలు లేదా సుదీర్ఘమైన ప్రశ్నోత్తరాల సమావేశాలలో పాల్గొనడమే కాకుండా సాధ్యమైనంత ఎక్కువ మందికి సత్య సందేశాన్ని అందించడానికి మరియు వారిని సంస్కరించడానికి తగిన ప్రభావవంతమైన మార్గాలను కనుగొనవలెను.

సహచరులు అనుసరించిన గొప్ప పద్ధతి కూడా ఇదే. వారు కూడ ప్రచారం చేశారు. కాని నేటి ప్రజలు ప్రాపంచిక ఆందోళనలలో మునిగిపోయారు, కావున వారికి నచ్చజెప్పడం చాలా కష్టం. అందువలనే చాలా వివేవక వంతముగా వారికి నచ్చజెప్పాలి. ఒకవేళ మన ఆచరణాత్మక ఉదాహరణలు మనం ప్రకటించే సందేశాన్ని ప్రతిబింబించినప్పుడు, సహజంగానే మన వైపు దృష్టి కేంద్రీకరించబడుతుంది.

హుజూర్ (అ) తన జీవితంలోని ఒక ప్రభుత్వ రెవెన్యూ అధికారి గురించి ఒక ఉదాహరణ ఇచ్చారు, అతను తనతో వాదించేవాడు. నేను అతనికి కొన్ని సలహాలు చేసేవాడిని. "అతను నన్ను ఎగతాళి చేయడం ప్రారంభించాడు, కానీ నేను కూడా అతని విడిచిపెట్టలేదు. నేను కూడ నిన్ను వదిలి పెట్టను అని అన్నాను. నచ్చజెబుతూనే ఉంటాటను. సూచనలు ఇస్తూనే ఉంటాను. బహుశా వారు (అ) అతనిలో ఏదైన మంచితనంను చూసి ఉండవచ్చును. మరల ఇలా తెలిపారు. మొత్తానికి "నేను పట్టుదలతో నచ్చజెబుతూనే ఉన్నాను, సలహాలు ఇస్తూనే ఉన్నాను. చివరికి, ఒక సమయంలో అతడు గుక్కపెట్టి ఏడ్వడం ప్రారంభించాడు." నన్ను క్షమించమని అడుగుతూనే ఉన్నాడు. హేళన చేసేవాడు, ఎగతాళి చేసేవాడు. ఏడ్చే స్థితికి వచ్చాడు. మరల వారు (అ) ఇలా తెలిపారు. "కొన్నిసార్లు నీతిమంతుడు నిర్దయుడిగా, అనుమానస్పథముగా కనిపిస్తాడు." నిజానికి అతడు అంతర్గతంగా ఆశీర్వదించబడ్డాడు. మీరు అతనితో పట్టుదలతో ఉంటే, అతని అవగాహన ప్రకారం మరియు విజ్ఞానంతో అతనితో సంభాషిస్తే, అతను చివరికి అర్థం చేసుకుంటాడు." మరల ఇలా తెలిపారు. "ప్రతి తాళంకు ఒక తాళం చెవి ఉంటుందని గుర్తుంచుకోండి. మరియు మాటలకు కూడా ఒక తాళం చెవి ఉంటుంది, అంటే తగిన విధంగా మాట్లాడటం.సరైన విధముగా నచ్చజెప్పడం.

హుజూర్ (అ) ఇలా తెలిపారు. నేను మందుల గురించి చెప్పినట్లుగా, కొన్ని మందులు ఒకరికి ప్రయోజనకరంగా ఉంటాయి మరియు మరొకటి మరొకరికి ప్రయోజనకరంగా ఉంటాయి, అదేవిధంగా, ప్రతి విషయం ఒక నిర్దిష్ట వ్యక్తికి ఒక నిర్దిష్ట మార్గంలో చెప్పినప్పుడు ప్రయోజనకరంగా ఉంటుంది. ప్రతి ఒక్కరితో ఒకే విధంగా మాట్లాడం సరికాదు. ప్రచారకర్త ఎవరైనా తనను చెడుగా పిలిచినచో ఎలాంటి అభ్యంతరం చెప్పకూడదు, బదులుగా అలసిపోకుండా తన విధిని నిర్వర్తిస్తూ ఉండాలి. ధనవంతులు చాలా సున్నితమైన స్వభావాలను కలిగి ఉంటారు మరియు వారు ప్రపంచం పట్ల ఉదాసీనంగా ఉంటారు మరియు చాలా విషయాలను వినడానికి సహించలేరు. వారికి ఏదో ఒక సందర్భంలో చాలా జాగ్రత్తగా మరియు సౌమ్యతతో హెచ్చరించాలి.

(మాల్ఫూజాత్, వాల్యూమ్. 10, పేజీలు. 119-120)

అన్ని స్థాయిల వారికి ప్రచారం చేయాలి. ధనవంతులు మరియు పేదలు ఇద్దరికీ ప్రచారం చేయాలి. ధనవంతుల విషయానికొస్తే, హుజూర్ (అ) ప్రస్తావించిన బోధనా విధానం ఇది: తగిన సందర్భంను చూసుకొని, మృదువుగా మరియు తెలివిగా ప్రచారం చేయాలి. ఈ క్రమంలోనే హుజూర్ (అ) హజ్రత్ ఇబ్న్ అరబి ఉదాహరణను ఇస్తూ, ఇలా వ్రాశారు.

"ఫిర్‌ఔన్‌తో ఎందుకు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ సున్నితంగా వ్యవహరించమని మూసా హజ్రత్ మూసా (అ)కు తెలియజేశాడు. దీనికి కారణం, వాస్తవానికి, అతను చివరికి నమ్ముతాడని అల్లాహ్‌కు తెలుసు. దీని ప్రకారం, చివరికి 'నేను నమ్ముతాను' అనే పదం అతని నోటి నుండి వచ్చింది."

(మాల్ఫూజాత్, వాల్యూమ్. 10, పేజీలు. 232)

చివరికి అతడు చనిపోతున్నప్పుడు, మునిగిపోతున్నప్పుడు, అతను అదే పదాన్ని ఉచ్చరించాడు. 'నేను నమ్ముతాను'" హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ప్రచారం విషయంలో హజ్రత్ యూసుఫ్ అలైహిస్సలాం ఉదాహరణను ఇస్తూ ఇలా తెలిపారు. యూసూఫ్ (అ) జైలులో ఉన్నప్పుడు, మరో ఇద్దరు వ్యక్తులు కూడా తనతో పాటు నిర్బంధించబడ్డారు. వారి దృష్టిని తన వైపుకు తిప్పుకోవడంలో వారు అద్భుతమైన వివేకమును ప్రదర్శించారు. తాను వారికి ప్రవచిస్తే వారు అశాంతి చెందుతారని భయపడి, ముందుగా వారికి భరోసా ఇచ్చి, వారి సమయం నుండి ఎక్కువ సమయం తీసుకోనని మరియు వారి ఆహారం రాకముందే తాను పూర్తి చేస్తానని చెప్పాడు. వారు ఆందోళన చెందకుండా మరియు శ్రద్ధగా వినేలా వారు అలా చేశారు. హజ్రత్ యూసూఫ్ అలైహిస్సలాంకు బోధించే అవకాశం చాలా అరుదుగా లభించినట్లు అనిపిస్తుంది, కాబట్టి ఆ ఇద్దరు ఖైదీలు తమ కలల వివరణ కోసం వారిని అడిగినప్పుడు, వారు దానిని ఒక విలువైన అవకాశంగా భావించారు. వారు ఇలా అనుకున్నారు. "నేను వారి కలలకు అర్థంను చెప్పడానికి ముందు నా సందేశాన్ని అందిస్తే, వారు తప్పకుండా వింటారు."

మరల హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఒక ఉదాహరణను ఇచ్చారు. హజ్రత్ యూసూఫ్ (అ) ఉదాహరణ కాదు. ఒక ఉదాహరణ హజ్రత్ యూసూఫ్ (అ) గారిది. రెండవ ఉదాహరణ ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిది. ప్రవక్త (స) ప్రవక్తుత్వ ప్రకటన చేసిన ప్రారంభ రోజులలో, మక్కా ప్రజలకు ఇస్లాం సందేశాన్ని తెలియజేయాలను కున్నప్పుడు, వారు తప్పించుకుని తిరిగేవారు, వినడానికి నిరాకరించేవారు. కాబట్టి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక విందు ఏర్పాటు చేశారు. ముందుగా ఆతిథ్యం ఇచ్చిన తరువాత వారికి ప్రచారం చేయాలనుకున్నారు. కాని వారు లేచి ప్రవక్త (స) మాట వినకుండా వెళ్లిపోయారు. మరోసారి ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం మరొక ప్రణాళికను రూపొందించారు.వారిని మళ్ళీ ఆహ్వానించారు, కానీ ఈసారి, ఆహారం వడ్డించే ముందు, వారు తమ ప్రవక్తుత్వ ప్రకటనను గూర్చి తన సందేశాన్ని తెలియజేశారు. వారు భోజనం కోసం వేచి ఉన్నందున, వారు కూర్చోవలసి వచ్చింది, కాబట్టి ప్రవక్త (స) తన సందేశాన్ని తెలియజేయగలిగారు.

ఈ సూక్తుల నుండి, ప్రవక్తలు ఉపయోగించిన ఉపదేశ పద్ధతి గురించి కూడా మనం నేర్చుకుంటాము. అందువల్ల, వాటిని అనుసరించేటప్పుడు, ఉపదేశాన్ని మరియు సలహాను అందించేటప్పుడు, విషయాన్ని నిజంగా తెలియజేయాలి, అయితే అది ఇతరులపై భారంగా ఉండకూడదు అని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. మరో మాటలో చెప్పాలంటే, సత్యాన్ని మాట్లాడాలి కానీ అది ఇతరులకు భారంగా మారని విధంగా వ్యక్తపరచాలి అనే సూత్రం స్థాపించబడింది. కాబట్టి, విజ్ఞానంతో మాట్లాడాలి మరియు ఎల్లప్పుడూ ఈ సూత్రాన్ని మనస్సులో ఉంచుకోవాలి.

(తఫ్సీర్-ఎ-కబీర్, వాల్యూమ్. 3, పేజీలు. 312-313)

యూరప్ ఇస్లాంను అంగీకరిస్తుందనే భావనను ఊహించలేని సమయంలో, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ రచనలను ఆంగ్లంలోకి అనువదించి యూరప్ అంతటా పంపిణీ చేశారు. మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారికి ఒక జమాత్‌ను అనుగ్రహించాడు. అప్పుడు వారు (అ) వారికి ఇలా ఉపదేశించారు. జిహాద్ ఇస్లాంలో ముఖ్యమైన భాగం. దానిని ఎప్పటికీ వదిలివేయకూడదు. ఏ

విధముగానైతే నమాజ్‌లు, ఉపవాసం, హజ్ మరియు జకాత్‌లు ఇస్లాం యొక్క ఆజ్ఞలు, వాటిని అన్ని కాలంలలో ఆచరించవల్సినట్లే, అదే విధముగా అన్ని యుగాలలో అవసరమైన మరియు ఎల్లప్పుడూ అమలు చేయవలసిన ఆచరణ జిహాద్ ఒకటి. అందువలన, ఇది నిజమైన జిహాద్ పద్ధతి. ఈ యుగంలో జిహాద్ అంటే ఏమిటి?. అహ్మదీలు జిహాద్ చేయరని మనపై ఆరోపణలు చేస్తారు. నిజానికి, మనము జిహాద్ చేపడతాము, కానీ దానిని నిర్వహించే విధానం మారిపోయింది. ఈ విషయంలో చాలా చర్చలు జరుగుతున్నాయి. అహ్మదీయేతర ముస్లింలు మనం జిహాద్‌ను విడిచిపెట్టారని, మనము దానిని తిరస్కరిస్తున్నామని ఆరోపిస్తున్నారు, అయితే వాస్తవానికి, మనము చేస్తున్న పని అసలైన జిహాద్. అనగా ప్రచారం చేయడం. మనం ప్రచారం చేస్తూ సందేశాన్ని అందిస్తున్నాము. ప్రపంచవ్యాప్తంగా ఇస్లాం మరియు అహ్మదీయత్‌లను గూర్చి ప్రచారం చేస్తున్నాము. అహ్మదీయత్ ద్వారా ఇస్లాం యొక్క నిజమైన బోధనలను ప్రజలకు తెలియజేస్తున్నాము. ఆఫ్రికా, యూరప్, దక్షిణ అమెరికా, ఉత్తరరి అమెరికా, ఆస్ట్రేలియా మరియు దీవులలో మనకు మిషన్లు ఉన్నాయి. వీటన్నిటి ఉద్దేశ్యం ఏమిటి? వాస్తవానికి, ఇది మనము చేపడుతున్న జిహాద్. కాబట్టి, మనము జిహాద్‌ను నమ్మము అని చెప్పడం తప్పు. నిజానికి, నేను చెప్పినట్లుగా, జిహాద్ నిర్వహించే విధానం మారిపోయింది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. నేడు మీరు చేయవలసిన జిహాద్ కలం జిహాద్. మీ పెన్ను ముక్కులు మరియు నిబ్‌లు మీరు జిహాద్ చేపట్టడానికి ఉపయోగించే ఖడ్గాలు. వీటి ద్వారనే జిహాద్ చేయడం. ఇది మతాన్ని వ్యాప్తి చేసే యుగం, ఇదే సరైన సమయం. ఇందుకోసం ఇవి తప్పనిసరి. ఈ విధముగా కలం ద్వారా జిహాద్‌లో పాల్గొనండి. ఈ సూత్రాన్ని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. వాగ్దానం చేయబడిన వ్యక్తి మసీహ్ మౌవూద్ కాదని లేదా మసీహ్ మౌవూద్ ఈ విధముగా అవతరించ కూడదని మీరు మాతో ఎందుకు వాదనలు చేస్తున్నారు? మీరు తప్పు చేస్తున్నారని ప్రపంచానికి తెలియజేయాలి. పవిత్ర ఖురాన్ మరియు హదీలలో ఏమి చెప్పబడిందో మనం వారికి సరిగ్గా వివరించాలి. ఒక వైపు, మసీహ్ మరియు మహదీ రావాలని వారు అంగీకరిస్తారు, కానీ మరోవైపు, వారు వారిని తిరస్కరిస్తున్నారు. మనం వారి పదజాల చర్చలు మరియు వివాదాలలో చిక్కుకుంటే, ఎటువంటి ప్రయోజనం ఉండదు. మన నిజమైన లక్ష్యం ప్రపంచవ్యాప్తంగా ఇస్లాం యొక్క ఆధిపత్యాన్ని స్థాపించడమే అని మనం వారికి చెప్పాలి, ఎందుకంటే ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వ సల్లం మొత్తం ప్రపంచానికి ప్రవక్త మరియు సందేశహరుడిగా అవతరించారు. నేడు, మనము ప్రపంచ జనాభాలో పావు వంతు కంటే తక్కువగా ఉన్నాము. ప్రపంచాన్ని ఇస్లాం పతాకం కిందకు తీసుక రావడానికి ముందే మనం చాలా పెద్ద ఘనకార్యం చేశామని ఎలా చెప్పుకోగలం?.

నేడు, ఈ రకమైన జిహాద్‌ను చేపట్టడం మన పని మరియు అప్పుడే మన జిహాద్ విజయవంతమవుతుంది. లేకపోతే, ఇతర ముస్లింలు చేయాలనుకునే జిహాద్ ద్వార ఏమైన ప్రయోజనం ఉందా? దాని నుండి ఏమైనా ఫలితాలు వెలువడు తున్నాయా? ఎలాంటి ఫలితాలు వెలువడడం లేదు.

అందువల్ల, ప్రతి అహ్మదీ చేపట్టవలసిన జిహాద్ ఇది. దీనిని గూర్చియే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మనకు వివరించారు. అంతేగాని నేటి ముస్లింలు ఎటువంటి ప్రయోజనం పొందలేకపోతున్న ఖడ్గపు జిహాద్‌ను గూర్చి మాత్రం కాదు. దాని కారణంగా వారు ప్రతి చోట అవమానాన్ని ఎదుర్కొంటున్నారు. అందుకు బదులుగా, నేను ముందుగా తెల్పినట్లుగా విజ్ఞానం, తెలివితేటలతో ముందుకు సాగాలి. వాటి ద్వారా ప్రచార మార్గాలను ఓర్పుతో అన్వేషిస్తూ ఉండాలి. మరియు అల్లాహ్‌తో సజీవ సంబంధాన్ని ఏర్పరచుకోవాలి.

మిషనరీలు జమాత్ సభ్యుల నైతిక శిక్షణపట్ల కూడా శ్రద్ధ వహించాలి మరియు ఈ జిహాద్‌ను చేపట్టే సైన్యాన్ని సిద్ధం చేయాలి. మరియు నేను మిషనరీలకు చెబుతున్నాను, వారిపై ఒక గొప్ప బాధ్యత ఉంది. వారి విధి జమాత్ యొక్క నైతిక శిక్షణకు శ్రద్ధ వహించడమే కాదు, ఆ శిక్షణతో పాటు, వారు జమాత్ సభ్యులను సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌తో అనుసంధానించాలి. వారు ఈ సంబంధాన్ని ఏర్పరచుకున్న చోట, వారు తమ విజ్ఞానాన్ని కూడా పెంచుకోవాలి మరియు ఈ జిహాద్‌కు వారిని సిద్ధం చేయాలి. మిషనరీలు అలా చేసినప్పుడు మాత్రమే వారు తమ ప్రతిజ్ఞను నెరవేర్చినవారవుతారు.

ప్రచారం ఎలా చేయాలి?, మిషనరీలు ఎలా ఉండాలి? అనే అంశంపై ఒకసారి, మిషనరీలకు సలహా ఇస్తూ, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా తెలిపారు.

నిజానికి, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి రెండు లేదా మూడు సందర్భాలలో మిషనరీలకు ఇలాంటి మార్గదర్శకత్వాన్ని అందించారు; ఆ ప్రసంగాలు చాలా పెద్దవిగా ఉన్నాయి. అవకాశం వస్తే నేను వాటిని ప్రస్తావిస్తాను. ప్రస్తుతానికి, నేను ముఖ్యమైన అంశాల సంక్షిప్త సారాంశాన్ని ప్రస్తావించుచుతాను.

మొదటి విషయం ఏమిటంటే, ఒక మిషనరీ తన మనస్సును శుద్ధి చేసుకోవాలి. అతను తన స్వంత శుద్ధి కోసం ప్రయత్నించాలి మరియు తరువాత జమాత్ సభ్యులలో కూడా మనోశుద్ధి తీసుకురావడానికి ప్రయత్నించాలి. అతను తహజ్జుద్ చేయడం అలవాటు చేసుకోవాలి మరియు జమాత్ సభ్యులను ఆరాధన వైపు మళ్ళించాలి. అతను పవిత్ర ఖురాన్‌ను శ్రద్ధగా అధ్యయనం చేయాలి మరియు జమాత్ సభ్యులను దాని అధ్యయనంలో కూడా నిమగ్నం చేయాలి. ఒకవేళ ప్రచార కర్తల తయారు చేయాలనుకున్నచో ముందు మానవుడు అల్లాహ్ స్మరణలో నిమగ్నమై జమాత్ సభ్యులను కూడా దాని వైపు ప్రోత్సహించేలా ఉండాలి. మరల హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా తెలిపారు. అదే విధముగా వ్యక్తిగత లైబ్రరీని కలిగి ఉండటం చాలా ముఖ్యం. ఎందుకంటే అది చదవడానికి మక్కువను కలిగిస్తుందని దృష్టిని ఆకర్షించారు. నేడు, భౌతిక పుస్తకాలను చదివే ధోరణి తగ్గినప్పటికీ, అల్‌ఇస్లామ్ వెబ్‌సైట్‌లో చాలా పుస్తకాలు మరియు విస్తారమైన మొత్తంలో జమాత్ సాహిత్యం అందుబాటులో ఉన్నది. పుస్తకాలు కొనుగోలు చేయలేనివారు లేదా ఈ విషయంలో సహజంగా ఆసక్తిని పెంచుకోని వారు కనీసం ఈ వనరును సద్వినియోగం చేసుకోవాలి మరియు చదవడానికి నిర్దిష్ట సమయాన్ని కేటాయించాలి.

అలాగే, ఒక మిషనరీకి అల్లాహ్ పై పూర్తి నమ్మకం మరియు విశ్వాసం ఉండాలి.

ఒకరు తమపై తాము అతిగా నమ్మకం ఉంచుకోకూడదు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ను అన్నిటికీ మూలంగా పరిగణించాలి, ఎందుకంటే నిజానికి ఆయన ద్వారానే మనం ప్రతిదీ సాధిస్తాము. ప్రజలతో ఒక మిషనరీ సంబంధాలు కూడా మెరుగుపడాలి. మన ప్రజా సంబంధాలు తరచుగా బలహీనంగా ఉంటాయి మరియు దీని కారణంగా, సందేశాన్ని ప్రచారం చేయు పరిధి పరిమితమై ఉంటుంది. మనం దీనిపై కూడా శ్రద్ధ వహించాలి. చాలా తక్కువ మంది మాత్రమే ఇతరులతో సంబంధాలను ఏర్పరచుకోవడంపై శ్రద్ధ చూపుతారు. ఈ విషయంలో మనం ఎదిగి, మన బృందాలను కూడా ఎదగమని ప్రోత్సహించినప్పుడు, మన ప్రచారానికి మార్గాలు విస్తరిస్తూనే ఉంటాయి.

మరల ధైర్యంగా అబద్ధాన్ని ఖండించే ధైర్యం కూడా ఉండాలి. ఇది కూడా ఒక మిషనరీకి ఉండవలసిన గొప్ప గుణం మరియు అతను జమాత్ సభ్యులలో కూడా ఈ గుణాన్ని నింపుకోవాలి. ఒకరు స్థిరత్వాన్ని పెంపొందించుకోవాలి. ఒక వ్యక్తి సత్కార్యాలు చేసి, కొన్ని రోజులు మాత్రమే ప్రచారం చేసి లేదా ఆరాధించడానికి ఉత్సాహాన్ని ప్రదర్శించి, ఆ తర్వాత ఈ విషయాల గురించి మరచిపోయే పరిస్థితి ఉ ండకూడదు. లేదు. బదులుగా, ఒక మిషనరీ ఈ విషయాలపై దృఢంగా ఉండటమే కాకుండా, జమాత్‌లో కూడా అదే స్ఫూర్తిని పెంపొందించుకోవాలి. మిషనరీలు ఈ విషయాలపై స్వయంగా చర్య తీసుకున్నప్పుడు, ఈ స్ఫూర్తి ఖచ్చితంగా జమాత్ సభ్యులలో కూడా వేళ్ళూనుకుంటుంది. అప్పుడే అల్లాహ్ వైపు పిలుపునిచ్చే వారు ప్రజలకు సరైన రీతిలో సమాధానం ఇవ్వగలరు మరియు వారు అవమాన కరమైన స్థితికి గురి కారు.

( నసాయిహ్ ముబల్లిఘిన్, రచయిత హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహమూద్ అహ్మద్ రజి ఖలీఫతుల్ మసీహుస్సాని రజి పేజీలు 1-13 మరియు 20)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా కేవలం భాషను నేర్చుకున్న మాత్రమున ప్రచారం చేయు విధానం రాదు. నిజానికి విజ్ఞానమే ముఖ్యం. ఆపై లోతుగా ఆలోచించే అలవాటును పెంపొందించుకోవాలి. ఒక మిషనరీ సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌తో సజీవ సంబంధాన్ని కూడా కలిగి ఉండాలి.

ఒక మిషనరీ తనను తాను ఈ ప్రత్యేకతలను కలిగి ఉండటమే కాకుండా, జమాత్ సభ్యులలో కూడా ఆ లక్షణాలను అలవర్చడానికి కూడా ప్రయత్నించాలి. ఇది సాధించబడితే, మనం గొప్ప విప్లవాత్మక మార్పును తీసుకురాగలము. అప్పుడే మనం ప్రపంచవ్యాప్తంగా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జెండాను ఎగుర వేయ గలుగుతాము; మరియు అప్పుడు మాత్రమే మనం ముస్లింలకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రాక యొక్క వాస్తవికతను పరిచయం చేయగలము మరియు వారి బైఅత్ చేయమని వారిని ఆహ్వానించగలము. అందువల్ల, మనం నెరవేర్చడంపై దృష్టి పెట్టవలసిన అనేక బాధ్యతలు ఉన్నాయి మరియు వీటి అవసరం చాలా ఉంది. ఈ విషయంలో మన మిషనరీలు పోషించాల్సిన పాత్ర చాలా ఉంది. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రతి ఒక్కరికీ ఈ బాధ్యతను నెరవేర్చే సామర్థ్యాన్ని ప్రసాదించుగాక, మరియు అల్లాహ్ వైపు పిలిచేవారికి నిజమైన జ్ఞానాన్ని పొందేందుకు, సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌తో సంబంధాన్ని ఏర్పరచుకునేందుకు మరియు ఇస్లాం మరియు అహ్మదీయత్ సందేశాన్ని ప్రపంచంలోని ప్రతి మూలకు తెలియజేయడానికి ఆయన వీలు కల్పించుగాకా!.

## జల్సా సాలానా యు.కేలో పాల్గొన్న అతిథుల అభిప్రాయాలు:

రోడ్రిగ్ ఐల్యాండ్ పోలీస్ ఫోర్స్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ మనోజ్లోజ్ మల్చిన్ గారిట్లన్నారు."నేను పోలీస్ కమిషనర్ మరియు డివిజనల్ కమాండర్‌గా అనేక అధికారిక, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్నాను, కానీ సభలు జరిగిన రోజుల్లో నేను చూసినది నిజంగా ఆదర్శప్రాయమైనది. ఇది వ్యవస్థ, క్రమశిక్షణపు అమూల్యమైన పాఠం. పదివేల మంది స్వచ్ఛంద సేవకుల ఉనికి ఒక వింత అద్భుతం. అందరూ అసమానమైన అంకితభావంతో కలిసి పనిచేశారు. నేనొక స్వచ్ఛంద సేవకుడిని చూశాను, అతని చేతికి కట్టు కట్టి ఉండెను. అతని చేతికి గాయమైంది, కానీ అతను చిరునవ్వుతో ఇతరులకు సేవ చేస్తున్నాడు. నేను వైద్యులు, ఐటీ నిపుణులు, వ్యాపారవేత్తలు, పిహెచ్‌డి హోల్డర్‌లను కలిశానని వీరు చెబుతున్నారు, వారందరూ వినయం, దృఢ సంకల్పంతో సేవా భావంతో పనులు చేస్తున్నారు. వార్షిక సభలకు మమ్మల్ని తీసుకెళ్లిన డ్రైవర్‌ను, అతని వృత్తిని నేను అతనిని అడిగినప్పుడు, అతను బయోకెమిస్ట్రీలో పిహెచ్‌డి చేసానని చెప్పాడు. ఇది నాపై లోతైన ప్రభావాన్ని చూపింది. నా జీవితంలో సమాజం పట్ల ఇంత భక్తి, వినయాన్ని నేనెప్పుడూ చూడలేదు. వారు కార్యక్రమం గొప్పగా ఉందని, భద్రతా ఏర్పాట్లు గొప్పగా ఉన్నాయని చెప్పారు. సారాంశేమనగా ప్రతిదీ నాపై లోతైన, శాశ్వత ముద్ర వేసింది, నేను నా దేశానికి తిరిగి వెళ్తున్నాను, కానీ నా తోటి పోలీసు అధికారులు, కుటుంబ సభ్యులతో పంచుకోవడానికి నా వద్ద చాలా జ్ఞాపకాలున్నాయి, వాటిని నేనిక్కడి నుండి నాతో తీసుకెళ్తున్నాను."

బెల్జియం నుండి వచ్చిన అతిథి, మానవ హక్కుల సంస్థ ఎచ్,ఆర్‌డబ్ల్యూ ప్రతినిధి జతూర్ సాహిబ్ ఈ సభలలో పాల్గొన్నారు. ఈ అసాధారణ సమావేశంలో భాగం కావడం నాకు నిజంగా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. మీ ఆప్యాయత, అద్భుతమైన ఆతిథ్యం కారణంగా ఇది ఒక చిరస్మరణీయ అనుభవం మాత్రమే కాదు, చాలా రోజులు వేలాది మంది హాజరైన ఇంత పెద్ద ఎత్తున సభలను నిర్వహించడం ఖచ్చితంగా ఒక అసాధారణ విజయం. స్వచ్ఛంద సేవకులతో మాట్లాడుతున్నప్పుడు, ప్రతి విభాగం నెలల ముందుగానే ఎలా సిద్ధం అవుతుందో నాకు తెలిసింది. బాధ్యతలు కేటాయించబడతాయి, వ్యక్తులకు చాలా స్పష్టమైన రీతిలో శిక్షణ ఇవ్వబడుతుంది. నిర్వహణ నైపుణ్యాలు మాత్రమే కాకుండా దాని వెనుక ఉన్న నైతిక పునాది కూడా నన్ను ఆకట్టుకుంది. శిక్షకులు నియమాలను వివరించడమే కాకుండా మానవత్వానికి సేవ, వినయం, ప్రతి అతిథి పట్ల గౌరవం వంటి విలువలను కూడా పెంపొందించారు. ఈ విలువలు ప్రతి పనిలోనూ స్పష్టంగా కనిపించాయి. కార్ పార్కింగ్‌లో మార్గనిర్దేశం చేసినా, టాయిలెట్లు శుభ్రం చేసినా, ఆహారం అందించినా, రిజిస్ట్రేషన్ చేసినా లేదా సెక్యూరిటీ వద్ద బ్యాగులను తనిఖీ చేసినా, ప్రతి ఒక్కరూ గౌరవంగా, ఆప్యాయతతో తమ విధులను నిర్వర్తించారు. జమాఅతేతర అతిథిగా, నేను చాలా బాగా వ్యవస్థీకృత వ్యవస్థను చూశాను, ఎటువంటి పెద్ద వివాదాన్ని చూడలేదు లేదా వినలేదు. ఇది మీ జమాఅత్ శాంతి మరియు అహింసా ఆచరణాత్మక శిక్షణను లోతుగా స్వీకరించిందని చూపిస్తుంది. ఆపై నేను చూసిన అత్యుత్తమ అంశం విద్య మరియు మేధో వికాసం పట్ల మీ జమాఅత్ గంభీరత అని ఆయన చెప్పారు. సమావేశంలో, అత్యుత్తమ విద్యార్థులను ప్రకటించారు, ఈ చర్యలు వ్యక్తిగత ప్రగతి, జ్ఞానం పట్ల గౌరవాన్ని ప్రతిబింబిస్తాయి. ఆపై సభలలో, నేను పదేపదే అనురాగపు నిజమైన వ్యక్తీకరణలను చూశానని ఆయన చెప్పారు. వారి పిల్లల పట్ల తల్లిదండ్రుల కరుణ, సమూహ నాయకులకు వారి బృందం పట్ల అవగాహన, స్వచ్ఛంద సేవకుల ఆకస్మిక సహాయం, అతిథులను, అపరిచితులను కూడా, వారు మీకు ఎలా సేవ చేయగలరని అడగడం, సాధారణంగా, ప్రజలు వారి బాధ్యతలను మించి సేవ చేయడం కనిపించింది, ఆపై మీ జమాఅత్ ఆధ్యాత్మిక పునరుద్ధరణ, మేధో విస్తరణతో ముడిపడి ఉందని చూడటం ఆనందకరమైన ఆశ్చర్యం అని ఆయన చెప్పారు. మీ నమ్మకం ప్రకారం, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నేటికీ మానవులతో మాట్లాడుతుండటం, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన లక్షణాలను విడిచిపెట్టలేదని, బదులుగా పుణ్యమైన నాయకత్వం, ప్రేరణ ద్వారా తన పనిని కొనసాగిస్తున్నాడని తెలుసుకొని నేను సంతోషిస్తున్నాను.

బ్రెజిల్‌కు చెందిన ప్రావిన్షియల్ పార్లమెంట్ సభ్యుడు యోరాముర మాట్లాడుతూ, ఈ సమావేశంలో ఇస్లాం వివేకపరమైన బోధనల గురించి తెలుసుకుని నేను చాలా ఆనందం కలిగిందని చెప్పారు. ప్రార్థనలను చూడటం చాలా స్ఫూర్తిదాయకంగా ఉండెను. పఠించబడిన పద్యాలు నా హృదయాన్ని తాకాయి. ఇది నాకు మరపురాని అనుభవం, ఆతిథ్యం గురించి ఆ కాలపు ఖలీఫా ప్రసంగం కూడా నన్ను ఆకట్టుకుంది, ఇది తాత్కాలిక ఏర్పాటు అని, నలభై ఆరు వేల మంది ఇక్కడ గుమిగూడారని నేను ఆశ్చర్యపోయాను. చిన్న పిల్లలు స్వయంగా మంచినీళ్లు అందిస్తూ ప్రజలకు సేవ చేయాలనే కోరికను వ్యక్తం చేస్తున్నట్లు నేను నా కళ్ళతో చూశాను. ఈ ప్రజా సేవా, త్యాగపు స్ఫూర్తి శిక్షణ పొందిన హృదయాలలో మాత్రమే ఉంటుంది. అహ్మదీలు నిజంగా ప్రేమగలవారు, మర్యాదపూర్వకమైనవారు, నిజాయితీపరులు అని ఆచరణల ద్వారా కూడా ఇది రుజువగుతుంది. ఇది ప్రజలు, దేశాలు, మతాల మధ్య దూరాలను సృష్టించే బదులు హృదయాలను ప్రేమ , ఆప్యాయతతో అనుసంధానించడానికి నేర్పే జమాఅత్. అహ్మదీయ జమాఅత్ తాను బోధించే వాటిని ఆచరిస్తుంది అనేది పూర్తిగా నిజం, ఇది ప్రపంచానికి ఒక ఆదర్శం. ఈ విషయాలను చూసిన తర్వాత, నా హృదయం కూడా బాగా బలపడిందని, మానవత్వం పట్ల నా ఆలోచనలు కూడా మెరుగుపడ్డాయని వారు అంటున్నారు. తర్వాత వారు మీ మతం నా మతం కంటే భిన్నంగా ఉండవచ్చు అని అన్నారు, అయితే ఇది ప్రజలను వేరు చేయని మతం, వారిని ఏకం చేస్తుంది. మీరు ఎల్లప్పుడూ ఈ వెలుగును శిఖరంగా ఉండాలని నా ప్రార్థన. అహ్మదీయ జమాఅత్ బ్రెజిల్‌లతో పాటు ప్రపంచవ్యాప్తంగా సురక్షితంగా అభివృద్ధి చెందాలి. నేను ప్రజలను, ముఖ్యంగా బ్రెజిలియన్లను, ప్రపంచవ్యాప్తంగా ఆధ్యాత్మిక, మత, శాస్త్రీయ, మానవతా రంగాలలో అహ్మదీలు ఎలా తమ పాత్రను పోషిస్తున్నారో వచ్చి అహ్మదీయ జమాఅత్‌ను చూడమని కోరుతున్నాను.

చిలీకి సంబంధించిన రోస్టియో కార్టెస్ గారు కాథలిక్ విశ్వవిద్యాలయంలో వేదాంతశాస్త్రం, సర్వమత సంభాషణ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఆమె వివిధ మతాంతర కార్యక్రమాల్లో పాల్గొంటుంటారు. ఈ సంవత్సరం ఆమె ఈ సభలలో పాల్గొన్నారు. ప్రతి అంశాన్ని ఇంత గొప్పగా, లోతుగా ఏర్పాటు చేసిన సమావేశం వంటి కార్యక్రమం అపూర్వమైన సంఘటన అని ఆమె చెప్పింది. మొదటి రోజు, వాష్‌రూమ్‌కు వెళ్లవలసిన అవసరం రాకుండా వీలైనంత తక్కువగా తినడానికి, త్రాగడానికి ప్రయత్నించానని ఈ మహిళ చెప్పారు. ప్రపంచ ఇతర ఉత్సవాలలో జరిగే విధంగా, ఇంత పెద్ద జనసమూహం దృష్ట్యా, వాష్‌రూమ్‌లు మురికిగా, ఉపయోగించలేని విధంగా ఉంటాయని ఆమె భావించారు. ఈ సభలలో కూడా అదు పరిస్థితి ఉండవచ్చునని, చాలా కష్టమవుతుందని ఆమె భావించారు. అయితే, అనివార్య పరిస్థితిలో అక్కడికి వెళ్లినప్పుడు మరుగుదొడ్లను చూసి తాను చాలా ఆశ్చర్యపోయానని చెప్పారు. తరువాత అక్కడున్న మన ప్రతినిధురాలితో మాట్లాడుతూ, మీ ప్రజల పరిశుభ్రత ప్రమాణాలు అసమానమైనవి, వాష్‌రూమ్‌లు ఎవరూ ఉపయోగించనట్లు కనిపిస్తున్నాయని చెప్పారు. కొంతమంది వాష్‌రూమ్‌లు మురికిగా ఉన్నాయని కూడా ఫిర్యాదు చేశారు, కానీ మన అహ్మదీలే ఫిర్యాదు చేస్తారు. అయినప్పటికీ మీరు పారిశుధ్య కార్మికులకు సహాయం చేయాలని, వాటిని ఉపయోగించిన తర్వాత పూర్తిగా శుభ్రం చేయాలని నేను అహ్మదీలతో చాలాసార్లు చెప్పాను. ప్రతి అహ్మదీ దీనిపై శ్రద్ధ వహిస్తే, ఈ ప్రమాణాలను మెరుగుపడవచ్చును. ఇదేవిధంగా, ఆమె జమాఅత్ యొక్క పరస్పర సోదరభావం, ఐక్యతను ప్రస్తావించారు, మేము, లాటిన్ అమెరికా నుండి వచ్చిన జమాఅతేతర అతిథులం. కాని మేము కూడా మీ సభ్యుల వలె మారిపోయాం. మీ సభల వాతావరణం ప్రభావంతో, మాలో అదే స్ఫూర్తి స్థిరపడింది. సభలకు ముందు, మేము ఒకరినొకరు తెలుసుకోలేదు, ఇప్పుడు, సమావేశం కారణంగా, మేము ఒక కుటుంబంలా భావిస్తున్నాం.

బెనిన్ నుండి వచ్చిన ఒక అతిథి మహిళ చాబే అజామ్ తారౌ గారు సామాజిక వ్యవహారాల మంత్రిగా ఉన్నారు. ఆమె ప్రస్తుతం జాతీయ అసెంబ్లీ అధ్యక్షుడికి రాజకీయ సాంకేతిక సలహాదారుగా పనిచేస్తున్నారు. ఇది నా మొదటి అనుభవం అని ఆమె చెబుతున్నారు. నేను వార్షిక సభలలో పాల్గొంటున్నాను. అహ్మదీయ ముస్లిం సమాజం చాలా చక్కగా నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక సభలలో పాల్గొనడం వలన నేను చాలా కృతజ్ఞురాలిని. నన్ను హృదయపూర్వకంగా స్వాగతించారు. గొప్ప క్రమశిక్షణ, ఒక పద్ధతి ఉంది. అన్ని విభాగాలు తమ తమ పాత్రలను పోషించాయి, ఆ కాలపు ఖలీఫా సందేశాలు ఈ కార్యక్రమాన్ని మరింత ఉత్తమ స్థాయికి చేర్చాయి నేను ఇక్కడ చాలా నేర్చుకుంటున్నాను. ఇక్కడ జరిగే వార్షిక సభ కూడా ఐక్యతకు నిదర్శనం. ఇక్కడ వివిధ భాషలు, సంస్కృతులకు చెందిన సోదరులు, సోదరీమణులు కలిసి వస్తారు. అల్లాహ్, పవిత్ర ఖురాన్ ఒకే సందేశంతో ఐక్యంగా ఉంటారు. తరువాత ఆమె నేషనల్ అసెంబ్లీ అధ్యక్షుడికి, బెనిన్ ప్రజలకు నన్ను ఇంత హృదయపూర్వకంగా

**అహాదీస్ బోధనలు**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు:
**"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."**
(కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671)

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

**అహాదీస్ బోధనలు**

**"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.**
(మిష్కాతుల్ మసాబీహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్)

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu,***

స్వాగతించినందుకు, ఆదరించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని చెప్పారు.

మరొక అతిథి, గాస్టన్ అకంఫో, అర్జెంటీనాకు చెందినవారు ప్రస్తుతం పోర్చుగల్‌లో నివసిస్తున్నారు. అతను అయిన థింక్ ట్యాంక్ ఐ.పి.డి.ఏ.ఎల్ అనేది ప్రసిద్ధ థింక్ ట్యాంక్. వీరు దానికి సెక్రటరీ జనరల్‌గా పనిచేస్తున్నారు. ఆయన క్యాథలిక్ అయినప్పటికీ ఇస్లాం పట్ల కూడా ఆసక్తి కలిగి ఉన్నారు. ఈ సమావేశంలో మీ గ్రూపులోని అనేక లక్షణాలను చూసే అవకాశం నాకు లభించిందని, వాటిలో నాకు బాగా నచ్చినది మీ యువత తమ మతానికి కట్టుబడి ఉండటం, తమ బోధనలను దృఢ సంకల్పంతో అనుసరించడం అని ఆయన అన్నారు. మా సమాజంలో అధికంగా ఆచార క్రైస్తవులు ఉన్నారు, వారి బోధనలను వారు పాటించరని ఆయన అన్నారు. అదేవిధంగా, మా క్యాథలిక్ కార్యక్రమాలలో ఎక్కువ మంది వృద్ధులే ఉంటారని, మీ సభలలో, పాల్గొనేవారు మాత్రమే కాకుండా ముఖ్యమైన సేవలను కూడా యువతకు అప్పగించారని ఆయన అన్నారు. ఒక వైపు, దీనిని చూసి నేను చాలా సంతోషంగా ఉన్నానని, అదే సమయంలో, ఒక క్యాథలిక్‌గా, మీకు ఉన్న క్రమశిక్షణా ప్రమాణాలు మాలో లేవని నేను సిగ్గుపడుతున్నానని ఆయన చెప్పారు. ఈ వ్యక్తులు మీ ఖలీఫా పట్ల చూపించే గౌరవం, వారు ఆయనను గౌరవించే విధానం, ఆయనతో తమ సంబంధాన్ని వ్యక్తపరిచే విధానం కూడా ఆదర్శప్రాయంగా ఉన్నది.

ఇటలీ నుండి వచ్చిన అతిథి యూరోపియన్ పార్లమెంట్ ఇటాలియన్ ప్రెసిడెన్సీ డైరెక్టర్ జార్జియా యాకోల్ గారున్నారు. ఆమె ఇలా అభిప్రాయపడిరి, "ఇది కేవలం మతపరమైన సభ అని నేను అనుకున్నాను, కానీ నేను తప్పు చేశాను. వార్షిక సభ అనేది నిజంగా భావోద్వేగ అనుభవం, ఇది ఆత్మపై లోతైన ముద్ర వేస్తుంది. విశ్వాసం, సోదరభావం, ఆధ్యాత్మికత ఒకటిగా అనుసంధానించబడిన ప్రపంచంలోకి ప్రవేశించినట్లు అనిపిస్తుంది. ప్రపంచంలోని వివిధ మూలల నుండి వేలాది మంది ప్రజలు ఒకే ప్రయోజనం కోసం అనగా, దేవునితో, మానవత్వంతో మన సంబంధాన్ని బలోపేతం చేయడానికి కలిసి రావడాన్ని చూడటం నాకు చాలా హృదయపూర్వక అనుభవం. ఇదొక అద్భుతమైన సంస్థ, ప్రతిదీ స్వచ్ఛంద సేవకులు చేస్తున్నారనే వాస్తవం నన్ను బాగా ఆకట్టుకుంది, వీరిలో పిల్లలు, యువకులు, మహిళలు ఉన్నారు, వీరందరూ చాలా దయ, మర్యాద గలవారు. ఇదంతా అహ్మదీయ జమాఅత్ అసలు సందేశమైన శాంతి, సేవ, నిస్వార్థ ప్రేమ అను ప్రధాన సందేశానికి ఆచరణాత్మక ఉదాహరణ. ఇంకా ఆమె ఇలా తెలిపిరి. "నా హృదయంలో సదా చెక్కబడి ఉండే ఒక విషయం ఏమిటంటే, నేను పాల్గొనే అవకాశం లభించిన ప్రార్థన క్షణం. ఈ నిశ్శబ్దం లోతైన అర్థం, అనుసంధానంతో నిండి ఉంది." నా దృష్టిలో వార్షిక సభ కేవలం ఒక కార్యక్రమం కాదు, స్వీయ-జవాబుదారీతనం, ఇతరులతో ఎలా ప్రవర్తించాలో ఆలోచించడానికి ఒక ఆహ్వానం అని ఆమె చెప్పారు. ఇది బయటి వ్యక్తులపై కూడా ఇలా ప్రభావాన్ని చూపుతుంది.

కేప్ వెర్డే ద్వీపం రాజధాని ప్రాయా వైస్ మేయర్ ఫెర్నాండో పింటో సభకు వచ్చారు. సభ గురించి తన భావాలను మాటల్లో వ్యక్తపరచలేనని ఆయన చెప్పారు. నా వయసు అరవై ఐదు సంవత్సరాలు, నేను ప్రపంచంలోని పెద్ద సభలకు హాజరయ్యాను, కానీ నేను సభ లాంటి పెద్ద, వ్యవస్థీకృత సమావేశానికి ఎప్పుడూ హాజరు కాలేదు, ఇక్కడ నలభై ఆరు వేల మందికి పైగా ప్రజలు హాజరయ్యారు, ప్రతి వ్యక్తి ప్రేమ, ఆప్యాయతతో ఒకరినొకరు కలుసుకుంటున్నారు. ప్రతి ఒక్కరూ ఒక కుటుంబంలో భాగమైనట్లు అనిపించింది. ఈ సమయాన, ప్రపంచంలో శాంతి కోసం దేవుడు అవసరమని వారు అంటున్నారు. అహ్మదీయ జమాఅత్ సందేశం మన దేశంలో వ్యాపించి మన నాయకులకు అందాలని నేను కోరుకుంటున్నాను. మా దేశంలో కూడా, అహ్మదీయ జమాత్ మిషన్లు ప్రారంభం కావాలి, వారిలా అన్నారు, "నేను జమాత్ ఇమామ్ ప్రసంగాలన్నింటినీ విన్నాను. అవి నా హృదయాన్ని తాకాయి. ఈ సందేశాన్ని ప్రపంచంలోని అందరు నాయకులు వినాలి, తద్వారా వారు కూడా తమ బాధ్యతలను గ్రహించగలరు."

బెలిజ్ నుండి కొత్తగా వచ్చిన ఈథాన్ మారియానోస్ గారిట్లు చెప్పారు. ఈ సభకు హాజరై వర్తమాన ఖలీఫాను కలిసిన తర్వాత తన విశ్వాసం చాలా పెరిగింది. ఆ తర్వాత ఆయన తన చివరి శ్వాస వరకు వర్తమాన ఖలీఫాకు విధేయుడిగా ఉంటానని, ఖిలాఫాను ప్రేమిస్తానని చెప్పారు. పాశ్చాత్య సమాజం మనకు ఎవరైనా మీ కోసం ఏదైనా చేస్తుంటే, చేయనివ్వండి అని నేర్పుతుందని ఆయన చెప్పారు. కానీ ఇక్కడ, ప్రతి ఒక్కరూ వీలైనంత ఎక్కువ సేవ చేయడానికి ప్రయత్నిస్తున్నారు, తద్వారా వారు మరిన్ని అనుగ్రహాలు పొందవచ్చు. ప్రతి ఒక్కరూ తమ పరిమితులకు మించి సహాయం చేస్తున్నారు. వయస్సు లేదా జాతి గురించి ఎటువంటి ఆందోళన లేదని చూసి చాలా సంతోషంగా ఉంది. ప్రతి ఒక్కరూ ఒకరినొకరు ప్రేమిస్తారు, సేవ చేయాలనుకుంటున్నారు. ప్రజలతో సంభాషణ సమయంలో, ఇక్కడి ప్రజలు తమ వృత్తుల కంటే ప్రజలకు సేవ చేయడానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తారని స్పష్టమైంది. వారు తమ ఉద్యోగాలను వదిలి ఈ అనుగ్రహాలను పొందడం చాలా ముఖ్యమైనదని భావిస్తారు. సభ తర్వాత నా జీవితంలో వచ్చిన మార్పు అద్భుతమైనదని ఆయన చెప్పారు. ఖిలాఫా విలువ తెలియకపోవడం నుండి నా హృదయంలో వర్తమాన ఖలీఫా పట్ల బలమైన ప్రేమ కలగడం వరకు ప్రయాణం నిజంగా అద్భుతమైనది. ఇంతకు ముందు ఖలీఫా పట్ల ఇంత గౌరవంనాలో లేకుండెను. కానీ ఇప్పుడు నాకు ఖలీఫా చాలా ఇష్టం. ఇంకా వారిట్లనిరి. బెలిజ్‌లో కొంతమంది గుమిగూడితే, గొడవ జరుగుతుంది. మా నగర జనాభా యాభై వేలు, ఇక్కడ కూడా, అంతమందికి దగ్గరగా ఉన్నారని, కానీ పూర్తి శాంతి నెలకొని ఉంది. ఏర్పాట్లు చాలా బాగా ప్రణాళికతో చేయబడ్డాయి. పిల్లలకు నీరు అందించడం నుండి, యువత పార్కింగ్ స్థలంలో కార్లను వరుసలో ఉంచడం, ఆహారం పంపిణీ చేయడం, శుభ్రపరచడం వరకు ప్రతి ఏర్పాటును జాగ్రత్తగా చేశారని వారు చెప్పారు. ప్రతి ఒక్కరూ పూర్తి అంకితభావం, ప్రేమతో పనిచేస్తున్నారు. ఇవన్నీ చూశాను, అవి నన్ను చాలా ఆకట్టుకున్నాయి. ఉన్నత వృత్తుల నుండి వచ్చిన వ్యక్తులు కూడా అల్లాహ్ ప్రసన్నతను కోరుకునే కారణంగా, సేవ చేయాలనుకుంటున్నందున, అల్లాహ్ ప్రసన్నతను కోరుకునేలా ఎటువంటి అహంకారం లేకుండా సేవ చేయడంలో నిమగ్నమై ఉన్నారు. ఆపై యువతతో మాట్లాడిన తర్వాత, ప్రతి ఒక్కరూ విద్యపై చాలా శ్రద్ధ చూపుతున్నారని కూడా వారు అంటున్నారు.

చెక్ రిపబ్లిక్ నుండి సీనియర్ ప్రొఫెసర్ పీటర్ పెలికాన్ ఈ సమావేశానికి హాజరయ్యారు. ఇస్లామిక్ స్టడీస్ చెక్ రిపబ్లిక్‌లో ఇస్లామిక్ స్టడీస్, న్యాయశాస్త్రంలో నిపుణుడు. ఆయన ప్రభుత్వ స్థాయిలో వివిధ పదవులను నిర్వహిస్తున్నారు. ఆయన మ్యాగజైన్‌లు మరియు వార్తాపత్రికలలో వివిధ వ్యాసాలు రాస్తారు, ప్రధానంగా సున్నీ ముస్లిం. ఇది నా రెండవ సభ అని ఆయన చెప్పారు. గతంలో, నేను జర్మనీలో జరిగిన సభకు హాజరయ్యాను, ఇక్కడ కూడా నేను ఇంతకు ముందు చూసిన అదే ఉన్నత ప్రమాణాన్ని చూశాను, కానీ ఇక్కడ ఒక అదనపు విషయం ఉంది, అది ఇ కాలపు ఖలీఫా ఉనికి, ఇది నాపై గొప్ప ప్రభావాన్ని చూపింది. నేను ప్రపంచంలో చాలా సమావేశాలు మరియు ప్రదర్శనలను చూశానని, కానీ ఇంతకు ముందు చూసిన ఐక్యత, ప్రేమ, శాంతియుత వాతావరణాన్ని నేను చూడటం ఇదే మొదటిసారి అని ఆయన చెప్పారు. ఇక్కడ, ప్రతి వ్యక్తి ముఖాల్లో చిరునవ్వు, సేవా స్ఫూర్తి స్పష్టంగా కనిపించింది, ఇది అహ్మదీయ సమాజపు ఉన్నత శిక్షణకు నిదర్శనం. ఇ కాలపు ఖలీఫా చేసిన మొదటి ప్రసంగం కూడా నాకు ఊహించని, అద్భుతమైన అనుభవం అని ఆయన చెప్పారు. వారు చాలా వాస్తవికంగా మాట్లాడుతూ, అతిథులను ఎలా జాగ్రత్తగా చూసుకోవాలో చెప్పారు. అతిథుల హృదయాలు గాజు లాంటివి, వారిని జాగ్రత్తగా చూసుకోవాలి. ప్రజలు దీనిపై శ్రద్ధ చూపారు. నిజంగా వారిని జాగ్రత్తగా చూసుకున్నారు. భద్రతా ఏర్పాట్లు కూడా బాగున్నాయని, అంతా చాలా వ్యవస్థీకృతంగా జరిగిందని, ఈ పనులన్నీ ఎటువంటి అడ్డంకులు లేకుండా సజావుగా జరగడం ఆశ్చర్యంగా ఉందని ఆయన అన్నారు. ఇతరులు కూడా ఇక్కడికి రావాలని నేను భావిస్తున్నాను, తద్వారా వారు తమ కళ్ళతో ఈ సోదర వాతావరణాన్ని చూడగలుగుతారు. ఇక్కడి వాతావరణంలో ప్రేమ, సోదరభావం, శాంతి ఎలా ఏర్పడ్డాయో చూసి అనుభూతి చెందుతారని ఆయన అన్నారు. ఇది ప్రతి ఒక్కరూ కనీసం ఒక్కసారైనా అనుభవించాల్సిన అనుభవం. ఈ అనుభవం అహ్మదీయ సమాజం భవిష్యత్తు ఉజ్వలంగా ఉందని నన్ను ఒప్పిస్తుందని ఆయన అన్నారు. ఈ సమావేశం నా హృదయంలో ఇస్లాం గురించి మరింత గట్టి ప్రభావాన్ని సృష్టించింది. నేను స్వయంగా సున్నీ ముస్లిం అయినప్పటికీ, అహ్మదీ సోదరులను ముస్లింలే కారని నేను ఎప్పుడూ భావించలేదు. ఇక్కడ నాకు అహ్మదీ పండితులు, వివిధ భాషలలోని సోదరులతో ముఖాముఖి మాట్లాడే అవకాశం లభించింది, వారు జమాఅత్ నమ్మకాలు మరియు సిద్ధాంతాల గురించి చాలా నిజాయితీగా నాకు తెలియజేశారు. ఇది నాకు ముస్లింగా మాత్రమే కాకుండా చెక్ రిపబ్లిక్‌లో ప్రొఫెసర్‌గా కూడా చాలా ముఖ్యం. కొంతమంది వృద్ధులు, కొంతమంది యువకులతో స్వచ్ఛంద సేవకులతో మాట్లాడే అవకాశం కూడా నాకు లభించిందని వారు చెబుతున్నారు, వారు ఈ సేవను ఎందుకు చేస్తున్నారని నేను వారందరినీ అడిగాను. ప్రతి ఒక్కరి సమాధానం దాదాపు ఒకేలా ఉంది, మేము ఈ సేవను సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కొరకు, వాగ్దత్త మసీహ్ అలైహిస్సలాం అతిథుల కొరకు, మన స్వంత ఆధ్యాత్మిక అభివృద్ధి, సంస్కరణ కోసం మాత్రమే చేస్తున్నాము. సేవకులలో ఒకరు గత పదిహేను సంవత్సరాలుగా ఈ విభాగంలో సేవ చేస్తున్నానని, అతను చిన్నప్పటి నుండి, ప్రతి సంవత్సరం జల్సా

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*



రోజులను వాగ్దత్త మసీహ్ అలైహిస్సలాం అతిథులకు సేవ చేయడానికి అంకితం చేస్తున్నానని చెప్పారు. అతను ఈ సేవలన్నింటినీ ఎటువంటి ప్రాపంచిక ప్రతిఫలం ఆశించకుండా చేస్తున్నాడు. ప్రతి సేవకుడు తన సేవను నిజాయితీ, త్యాగ స్ఫూర్తి, ప్రేమతో నిర్వహించడానికి ఖిలాఫత్ వారి హృదయాలలో నింపిన ఉన్నత ఆధ్యాత్మిక శిక్షణయే ఇందుకు కారణం. ప్రతి సమయంలో, ప్రతి పరిస్థితిలో నిస్వార్థంగా తమ శక్తిని అందించడానికి సిద్ధంగా ఉన్న ఈ నిజాయితీపరులైన స్వచ్ఛంద సేవకుల పట్ల నా హృదయంలో నాకు అపారమైన గౌరవం, భక్తి ఏర్పడ్డాయి. ఒక ప్రొఫెసర్‌గా, అహ్మదీయ సమాజం విద్య, బోధనకు ఎంత ప్రాముఖ్యతనిస్తుందో చూడటం నాకు ఆహ్లాదకరంగా, ఆశ్చర్యకరంగా ఉందని కూడా వారు చెప్పారు. నేను పుస్తక దుకాణాలలో చాలా గంటలు గడిపాను. నేను వివిధ పుస్తకాలను జాగ్రత్తగా అధ్యయనం చేసాను. వాటి నాణ్యమైన అంశాలు, సాహిత్య శైలి చాలా అద్భుతమైనవి, ప్రశంసనీయమైనవి అని నేను కనుగొన్నాను. ఇది అద్భుతమైన, స్ఫూర్తిదాయక సాహిత్య సేవ పట్ల వారికి ఆలోచనలు ఉన్నాయి.

ఫ్రెంచ్ గయానాకు చెందిన క్రొత్తగా బైఅత్ చేసిన అమీనా మాలాసంగా ఇట్లు తెలిపిరి. సమావేశంలో అత్యంత హృదయ స్పర్శి అయిన విషయం ప్రజల మర్యాదలు మరియు ఆతిథ్యం అని అన్నారు. మీరు అలసిపోయి కూర్చునేందుకు స్థలం అవసరమైతే, అప్పటికే కూర్చున్న వారు వెంటనే లేచి మీకు స్థానం ఇచ్చేవారు. ఇక్కడ ఒక వింతైన శాంతి, స్వేచ్ఛ ఉంది. వర్ణించలేని ఆధ్యాత్మిక వాతావరణం, అత్యంత ప్రభావవంతమైన క్షణం నేను ఆ కాలపు ఖలీఫాను చూసినప్పుడు, కలిసినప్పుడు. నా కండ్ల నుండి అసంకల్పితంగా కన్నీళ్లు కారాయి. మొదటి నుండి ఖలీఫాతో ఉన్న సంబంధం, విధేయత అన్నీ సర్వశక్తిమంతుడైన దేవుడే సృష్టించాడు, ఏ మానవుడు వాటిని సృష్టించలేడు.

బల్గేరియాకు చెందిన క్రొత్తగా బైఅత్ చేసిన ఒకరు ఎవెలినా గారు కూడా ఇలా అన్నారు. నా ఇంట్లో నేనే అహ్మదీని అని ఆమె చెప్పారు. నేను అహ్మదీయత్‌ను చాలా లోతుగా అధ్యయనం చేసాను, మూడు సంవత్సరాల పరిశోధన తర్వాత దానిని అంగీకరించాను. ఇది యె.కె.లో నా మొదటి సభ. ఇది చాలా ఆధ్యాత్మిక సభ. ఖలీఫతుల్ మసీహ్ హాజరై ప్రసంగించే యు.కె. సభ చూసే అవకాశం కోసం నేను చాలా కాలంగా ఎదురుచూస్తున్నప్పటికీ, ఈ అనుగ్రహ దినాలలో, నేను అసమానమైన ఆధ్యాత్మిక వాతావరణాన్ని అనుభవించానని, దానిలో భాగం కావడం నా అదృష్టమని ఆమె చెప్పింది. దేవుని భక్తుల మధ్య ఉండటం వల్ల సర్వశక్తిమంతుడైన దేవునితో నా స్వంత సంబంధం కూడా బలపడింది. సోదర స్ఫూర్తి, ప్రతి అంశంలో కనిపించే ఉన్నత నైతిక, ఆధ్యాత్మిక ప్రమాణాలు నా హృదయంలో లోతైన ముద్ర వేశాయి. ఈ గొప్ప సమావేశాన్ని నిర్వహించడానికి అవిశ్రాంతంగా కృషి చేసిన స్వచ్ఛంద సేవకులు, నిర్వాహకులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయా లనుకుంటున్నాను. నా అనుభవం అద్భుతంగా ఉంది, అతిథుల సౌలభ్యం, సౌకర్యాన్ని ఎంత జాగ్రత్తగా చూసుకున్నారో చూసి నేను చాలా ప్రభావితమైనాను. ఈ అనుగ్రహ సమావేశం ముగింపులో, నేను మునుపటి కంటే బలమైన విశ్వాసంతో, మరింత సరైన జ్ఞానంతో, నేను ఇప్పుడు నిజమైన ఇస్లాంకు చెందినవాడిననే నిశ్చయతతో ఇంటికి తిరిగి వచ్చానని ఆమె చెప్పింది. మన ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) వాగ్దానం చేసినట్లుగా వాగ్దానం హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం రాక గురించి ఖలీఫతుల్ మసీహ్ ప్రసంగం చేసినప్పుడు నాకు అత్యంత ప్రభావవంతమైన క్షణం. నేను ఈ విషయం గురించి ఇంతకుముందు ఆలోచించి నప్పటికీ, ఖలీఫతుల్ మసీహ్ మాటలు నాకు కొత్త అంతర్దృష్టిని ఇచ్చాయి. నాకు ఇంతకు ముందు జరగని కొత్త కోణాలను చూపించాయి. ఖాతమున్నబియ్యీన్ తర్వాత ఎవరైనా వచ్చే అవకాశం గురించి కొంతమంది ప్రత్యర్థులు చేసే ఆరోపణలు, సందేహాలకు ఈ ప్రసంగం సమగ్రమైన, సహేతుకమైన సమాధానం అని ఆమె చెప్పారు. ఈ ప్రసంగం నా అవగాహనను మరింతగా పెంచింది, నా అవగాహనను విస్తృతం చేసింది, నా అవగాహనను విస్తృతం చేయడంలో, ఇది నా అంతర్దృష్టిని మరింతగా పెంచుకోవడానికి, నా దృక్పథాన్ని మరింత సమగ్రంగా మార్చడానికి ఒక సాధనంగా మారింది. నా హృదయంపై లోతైన ముద్ర వేసిన మరొక ప్రసంగం పవిత్ర ఖుర్‌ఆన్ దేవుని నుండి వచ్చిందనడానికి రుజువు అని ఆమె చెప్పింది. నేటి అభ్యంతరాలు ఎంత తార్కికంగా, స్పష్టంగా తిరస్కరించబడ్డాయో వినడం నాకు మనశ్శాంతిని ఇవ్వడమే కాకుండా, ఒక సమావేశంలో పవిత్ర ఖురాన్ సత్యంపై దాడి జరిగినప్పుడల్లా నేను కూడా ఈ ఆరోపణలను సమర్థించుకోగలననే కొత్త విశ్వాసాన్ని కూడా ఇచ్చింది. ఈ ప్రజలలో పుట్టిన కొత్త స్ఫూర్తి ఇదే.

బ్రెజిల్ నుండి వచ్చిన ఒక అతిథి ఇగోర్ లూకాస్, జర్నలిస్ట్, ప్రావిన్షియల్ పార్లమెంట్ సభ్యుడు, కార్యదర్శి. వారిలా అభిప్రాయపడ్డారు. సభ సమయపాలన ప్రశంసనీయమని ఆయన అన్నారు. ఇది గొప్ప ధర్మం. అహ్మదీయ సమాజ సభ్యుల ఆతిథ్యం, నిజాయితీ చాలా ఆకట్టుకున్నాయి. ఆహారం నుండి బాత్రూమ్‌లను ఉపయోగించడం వరకు, రవాణా నుండి సభ ప్రవేశ ద్వారం నిష్క్రమణ వరకు, అతిథులకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇవ్వబడింది. ఈ వాతావరణం ఒక వ్యక్తికి సంఘీభావం, త్యాగం గురించి ఒక పాఠం నేర్పుతుంది. ఆపై ఆహార వృధాను నివారించడానికి తీవ్రమైన ప్రయత్నాలు జరుగుతాయని, కానీ ఆహారాన్ని అందరికీ చాలా ఉదారంగా పంపిణీ చేస్తారని ఈ విషయం ద్వారా వారు ఆకట్టుకున్నారని ఆయన చెప్పారు.


ఇండోనేషియా నుండి వచ్చిన అతిథి గోమర్ గుల్తామ్ గారు ఒక పాద్రి. ఆయన ఇండోనేషియా కమ్యూనియన్ ఆఫ్ చర్చిలకు ఛైర్మన్‌గా ఉన్నారు. నాకు అహ్మదీయత్ తెలుసునని, కానీ ఈ సమావేశం ద్వారా అహ్మదీయత్ అనేది ఖాదియన్‌లోని ఒక చిన్న గ్రామంలో ప్రారంభమైన ఆధ్యాత్మిక ఉద్యమం అని, ఇప్పుడు ప్రపంచ ఆధ్యాత్మిక ఉద్యమంగా మారిందని నేను బాగా అర్థం చేసుకున్నాను. వివిధ దేశాల నుండి వచ్చిన అహ్మదీ సభ్యులు అల్లాహ్‌తో సంబంధం ఏర్పరచుకొను అభిరుచితో ఎలా వచ్చారో నేను చూశాను. సర్వశక్తిమంతు డైన అల్లాహ్‌తో మనిషి సంబంధాన్ని మరింతగా పెంచుకోవడంపై ప్రాధాన్యత ఇవ్వడం అత్యంత ఆకట్టుకునే విషయమని వారు అన్నారు. దీనిని నేడు చాలా మంది విస్మరిస్తున్నారు, కానీ ఇక్కడ ఈ ప్రాథమిక విషయాలు ముఖ్యమైనవి అవుతాయి. వారి అభిప్రాయాలు ఇలాగే ఉన్నాయి.

ఐస్లాండ్ నుండి వచ్చిన అతిథి నండ్ కేసోరో గారు, యూనివర్సల్ పీస్ ఫెడరేషన్ ఛైర్మన్ ఇట్లన్నారు, మత్తయి అధ్యాయం ఏడు సూక్తి 16 లో ఇట్లు వ్రాయబడెను. "వారి ఫలాల ద్వారా మీరు వారిని తెలుసుకుంటారు." 2025 వార్షిక సభలలో ఈ మాటలు నాకు శక్తివంతమైన, సజీవ వాస్తవికతగా కనిపించాయి. హాజరైన వారి ప్రకాశవంతమైన, ఆనందకరమైన ముఖాలను చూడటం నా హృదయాన్ని తాకింది. దేవుడు తన ప్రీతి అన్వేషణలో గుమికూడిన త ఈ సేవకుల ఐక్యతను చూసి సంతోషిస్తున్నాడనడానికి ఇదొక స్పష్టమైన సంకేతం. ఆఫ్రికాలో మానవతా సేవ చేస్తున్న ఒక హ్యూమేనిటి ఫస్ట్ కార్యకర్త మాట్లాడుతూ ఇట్లనెను. ఈ సేవ ఇతరులకు ప్రయోజనం చేకూర్చడమే కాకుండా వారిని దేవునికి దగ్గర చేస్తుంది. విశ్వాసాన్ని ఆచరణలో పెట్టడానికి ఇది శక్తివంతమైన జ్ఞాపిక. ఈ విధమైన అభిప్రాయాలునింకా చాలానే ఉన్నాయి.

కజకిస్తాన్ నుండి వచ్చిన ఒక జమాఅతేతర మహిళ సలేహ్ సాహిబా గారిట్లనిరి. నేను కజకిస్తాన్ నుండి వచ్చానని, నేను సభకు హాజరు కావడం ఇది మొదటిసారి అని చెప్పారు. నాకు అనేక ప్రాపంచిక కార్యక్రమాలు, సమావేశాలకు హాజరయ్యే అవకాశం లభించింది, కానీ ఇక్కడ పాల్గొనేవారి సంఖ్య నన్ను చాలా ఆకట్టుకుంది. ఆపై, మంచితనం కోసం వివిధ దేశాల నుండి వచ్చిన చాలా మంది ప్రజలు కూడా. వారి ఏకైక ఉద్దేశ్యం మంచితనం గురించిన మాటలు వినడం, ప్రపంచంలోని ప్రజలు శాంతి, సామరస్యంతో ఎలా జీవించవచ్చో, ప్రపంచం నుండి ద్వేష భావాలను తొలగించి, ప్రపంచంలో ప్రేమ, ఆప్యాయతను ఎలా వ్యాప్తి చేయాలో మాత్రమే అని ఆమె చప్పారు. మహిళల హోదాను పెంచడం గురించి ఖలీఫతుల్ మసీహ్ చెప్పిన మాటలు చాలా అద్భుతంగా ఉన్నాయి. ఈ సభల నినాదం అందరి పట్ల ప్రేమ, ఎవరి పట్ల ద్వేషం లేదు, ప్రజల ఐక్యత, మనం ఒకటిగా ఉండాలనే వాస్తవం వైపు మమ్మల్ని నడిపిస్తోంది. నేను అలాంటి మాటలు ఎప్పుడూ వినలేదు, ఇవన్నీ నా ఆత్మలో పాతుకుపోయాయి. నా యజమానురాలు అహ్మదీ కాదు. కానీ ఇప్పుడు దీనిని చూసిన తర్వాత చాలా మార్పు కలిగింది. ఇంతకు ముందు వాతావరణం ఆమెకు వ్యతిరేకంగా ఉందని, ఇప్పుడు కనీసం నేను ఆమెను వ్యతిరేకించడం మానేసి ఆమెకు మద్దతు ఇస్తాని అన్నారు.

ముష్తాక్ జహీర్ నెజా గారు ఆస్ట్రియా నుండి వచ్చాడు. ఆయన ఆస్ట్రియాలో ఇస్లామిక్ అధ్యయనాల ప్రొఫెసర్. వార్షిక సభలో నేను ప్రతిచోటా విశ్వాసులను చూశానని చెప్పారు. అందరూ చాలా స్నేహపూర్వకంగా ఉండేవారు, ఇస్లాంకు సేవ చేయడం పట్ల వారికి ప్రత్యేక మక్కువ ఉండేది, ఈ కాలపు ఖలీఫా మాటలు నన్ను చాలా ఆకట్టుకున్నాయి. ఆ సమయంలో, ప్రధాన స్రవంతి ముస్లింలలోని పండితులు గడ్డం పెంచుకోవడం, ప్రత్యేక దుస్తులు ధరించడం మాత్రమే సరిపోతుందని భావిస్తున్నారు. వారు పేరుకు ముస్లింలు కానీ అహ్మదీయ జమాత్ మాత్రమే ఇస్లాంను హృదయపూర్వకంగా సేవిస్తున్న ఏకైక సమూహం అని, బహుశా రెండు వందల సంవత్సరాలలో ఇది ప్రపంచంలో విజయం సాధిస్తుందని వారు అన్నారు. నేను సున్నీ ముస్లింని కానీ అహ్మదీయ జమాఅత్ స్థాపకులు నిజంగా పవిత్రమైన వ్యక్తి అని నేను నమ్ముతున్నాను, ఈ సమయంలో ఆయన ఆ కాలపు ముజద్దిద్ అని నేను అనుకుంటున్నాను. ఆయన ఇంతవరకు అంగీకరించారు. కానీ ఇప్పుడు నేను దాని

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*


Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail:
teluguweeklybadar@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian **బదర్**
తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2026-2028. Vol. 11. Thursday, 19 - MAR 2026, Issue No -12 .

ACT.MANAGER
ATHAR AHMAD SHAMIM
Mobile. : +91 98156 39670
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

గురించి ఆలోచిస్తున్నాను, వాగ్దత్త మసీహ్, ప్రతిజ్ఞ చేయబడిన మహ్దీని నమ్మడానికి నేను కొంచెం సంకోచిస్తున్నాను. ఇంకా నేను పరిశోధన చేస్తున్నాను. మొత్తమ్మీద వారికి ఈ దిశలో ఒక ఆలోచనపరమైన ధోరణి కలిగింది. కనీసం సత్యస్వభావికులైనందున తాను ఆలోచిస్తున్నానని చెప్పారు, మొండిగా తాను ఆలోచించనని చెప్పలేదు.

బల్గేరియా నుండి క్రొత్తగా జమాఅత్‌లో చేరిన అలిస్తా రూడీ క్రైస్తవ మతం నుండి ఇస్లాంను స్వీకరించారు. ఆమె ఇట్లనిరి. ఈ సభలలో పాల్గొనే ముందు, నేను కొత్తదానిని, నా సంస్కృతి, భాష భిన్నంగా ఉన్నందున నేను ఈ వాతావరణంలో ఎప్పుడూ భాగమని నేను భావించకపోవచ్చునని నేను భయపడ్డానని, కానీ నేను ఇక్కడ చూసిన ఐక్యత, ప్రేమ ప్రపంచంలో మరెక్కడా చూడలేదు. నేను ప్రపంచం నలుమూలల నుండి వచ్చిన ప్రజలను కలిశాను, కానీ వారందరూ ఒకే కుటుంబంలో భాగమైనట్లు భావించారు. ఒకరినొకరికి తెలియకపోయినా, మేము ఒకరినొకరు చిరునవ్వులతో కలిశాము. కొన్నిసార్లు ఒక వ్యక్తి విశ్వాసం, భక్తి గురించి సందేహాలు లేదా నిర్లక్ష్యం పేరుకుపోతాయి. వార్షిక సమావేశంలో పాల్గొనడం అంటే హృదయం, ఆత్మ స్వచ్ఛతను తిరిగి పొందడం, ఒక వ్యక్తి కొత్త ఆధ్యాత్మిక జీవితాన్ని ప్రారంభించడం లాంటిది. ఈ అనుభవం ఆత్మను మరల ఉత్తేజపరుస్తుంది. హృదయాన్ని శాంతి, ప్రశాంతతతో నింపుతుంది.

జార్జియాకు చెందిన రోలాండ్ షమ్‌వార్టే మాట్లాడుతూ, సభల శాంతియుత వాతావరణం, ప్రసంగాలు, ఖలీఫా ప్రసంగాలు ఆధ్యాత్మికతను అభివృద్ధి చేయడంలో పెద్ద పాత్ర పోషిస్తాయని, ఇస్లామిక్ బోధనలకు సంబంధించి ఆతిథ్యం గురించిన శుక్రవారం ప్రసంగం నాకు నిజంగా నచ్చింది. అదేవిధంగా, ఈ కాలంలోని ఖలీఫా గురించి స్త్రీల ప్రసంగం కూడా నాపై చాలా ప్రభావం చూపింది. నేను జార్జియన్ ముస్లింని, విశ్వవిద్యాలయంలో లెక్చరర్ అని చెప్పింది. రెండు సంవత్సరాల క్రితం నేను జార్జియాలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నాను. నా రంగం కూడా విద్యయే, మీ బృందం మహిళలను, పురుషులను చదువుకోవడానికి ఎలా ప్రోత్సహిస్తుందో నాకు చాలా నచ్చింది. ఎందుకంటే ఈ సంవత్సరం నేను ఇస్లామిక్ సూత్రాల తత్వాన్ని ఆంగ్లం నుండి జార్జియన్‌లోకి అనువదించగలిగానని ఆయన చెప్పారు. అనువదించడంతో నేను ఆనందించాను, ఆదివారం తన ముగింపు ప్రసంగంలో ఖలీఫతుల్ మసీహ్ మిమ్మల్ని ద్వేషంతో చూసే ఇతర ముస్లింల తప్పుడు ఆరోపణలను ఇస్లాం అందమైన బోధనలతో తిరస్కరించారని పేర్కొన్నారు, అది నాకు చాలా నచ్చింది. ఆపై బైఅత్ ప్రతిజ్ఞను చూడటం నన్ను చాలా ఆకట్టుకుంది. ఈ రోజుల్లో ఇస్లాం గురించి ప్రతికూల చిత్రం ప్రదర్శించ బడుతుందని చెబుతారు. ఇస్లాం అందమైన బోధనలను చూడాలనుకునే వారు సభలకు వచ్చి ప్రేమ, సోదరభావం, శాంతి వాతావరణాన్ని తన స్వంత కళ్ళతో గమనించ వచ్చును.

ఇదేవిధంగా, జెస్సికా గార్సియా కాల్ కాంగ్రెస్ సభ్యుడు శాన్ రికార్డో గారి భార్య. నేను గృహ హింస నిరోధక విభాగంలో పనిచేస్తున్నానని ఆమె చెప్పారు. ఖలీఫా తన ప్రసంగంలో మహిళలపై శారీరక హింసను మాత్రమే కాకుండా మహిళలపై భావోద్వేగ హింసను కూడా ప్రస్తావించారని తెలిసి నేను ఆశ్చర్యపోయాను. ఆమెకు ఒక ప్రశ్నకు సంపూర్ణ సమాధానం లభించలేదు, ఒక స్త్రీకి ఏదైనా జరిగితే, ఆమె ఎక్కడ సహాయం పొందగలదు? అప్పుడు వారు నన్ను కూడా అడిగారని ఆమె చెప్పింది. వారు జమాత్ వ్యవస్థ అని నేను వారికి చెప్పాను. ఖలీఫా వద్దకు రావచ్చును లేదా జమాఅత్ వ్యవస్థను ఆశ్రయించవచ్చుఅయను. అప్పుడు జమాఅత్ కూడా వారికి సహాయం చేస్తుంది, ఇతర మార్గాలను కూడా ఆమె అవలంభించగలదు. ఏదేమైనా, ఈ విషయాలన్నీ విన్నప్పుడు నేను ఉపశమనం పొందానని, వర్తమాన ఖలీఫా జమాఅత్ ప్రజలతో వ్యక్తిగత సంబంధాన్ని కలిగి ఉన్నారని నాకు కూడా ఉపశమనం కలిగిందని ఆమె చెప్పింది. కొంతమంది మీరు అభ్యంతరాలు లేవనెత్తే కొన్ని విషయాలు చెప్పారని అంటున్నారు, ముఖ్యంగా కొట్టడం అనే ప్రశ్న ఉన్న చోట, దానికొక వివరణ ఉంది, ఇది ఒక సుదీర్ఘ, ప్రత్యేక వ్యాసం, షరతులు ఎలాగూ పూర్తి కావు. ఈ షరతులు తీర్చబడితే, స్త్రీని కొట్టే ప్రశ్నకు సంబంధించినంతవరకు, ఈ షరతులు తీర్చబడే వరకు, ఆమెను కొట్టడానికి ఎటువంటి సందర్భం ఉండదు. ఇస్లాం బోధనను పాటించినచో ఇలా జరిగే అవకాశం చాలా వరకు తగ్గుతుంది.

స్వీడన్ నుండి ఇక్కడికి వచ్చిన ఒక అరబ్ మహిళ మాట్లాడుతూ, వార్షిక సభ మొత్తం కుటుంబాన్ని కలిగి ఉన్న పెద్ద ఇల్లు లాంటిదని చెప్పారు. స్వీడన్‌లో అరబ్ అహ్మదీలు చాలా తక్కువ మంది ఉన్నారు, అయితే అరబ్బులు వార్షిక సమావేశంలో అరబ్ టెంట్ పేరు విన్నప్పుడు, వారు ఒక వింతైన శాంతి, అనుబంధాన్ని అనుభవిస్తారు. ఇప్పుడు నేను ఇతర అరబ్ సోదరీమణులు, సోదరులను కలవడం చాలా సంతోషంగా ఉంది, అది నాపై గొప్ప ప్రభావాన్ని చూపింది. నేను ఈ కాలపు ఖలీఫాను కలిశాను, అది కూడా మంచి ప్రభావాన్ని చూపింది. పాల్గొన్న మొత్తం అతిథుల హృదయాలను తెరిచి, అహ్మదీయత్, నిజమైన ఇస్లాంను అర్థం చేసుకుని, ఆ కాలపు ఇమామ్ అనుచరులుగా మారుటకు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అనుగ్రహించుగాక! కొత్త అనుచరులు కూడా విశ్వాసం మరియు నిజాయితీలో పెరుగుటకు అల్లాహ్ అనుగ్రహించుగాక! అదేవిధంగా, ప్రతి అహ్మదీకి సభలలో వారు చూసిన, విన్న దానిని ఆచరించే సామర్థ్యాన్ని, దానిని వారి జీవితాల్లో భాగంగా చేసుకునే సామర్థ్యాన్ని, ప్రపంచం కంటే మతానికి ప్రాధాన్యతనిచ్చే సామర్థ్యాన్ని అల్లాహ్ ప్రసాదించుగాక. ఈ స్ఫూర్తి ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలి. ప్రతి అహ్మదీ ఎల్లప్పుడూ సభల శుభాలను పొందుదురుగాక. వారు తమను తాము, వారి వాతావరణాన్ని మెరుగుపరచుకోవడానికి కూడా కృషి చేయుదురుగాక!.

దీని గురించి పత్రికా నివేదికను కూడా సంక్షిప్తంగా ప్రస్తావింతును. ఇటాలియన్ ప్రెస్ కవరేజ్‌లో నివేదికలు ప్రచురించబడ్డాయి. ఈ వార్షిక సభల కొన్ని ముఖ్యమైన సెషన్‌లను యూరోపియన్ పార్లమెంట్ అధికారిక సంస్థ అయిన యూరోపియన్ కమ్యూనికేషన్ న్యూస్ ఏజెన్సీ ప్రత్యక్ష ప్రసారం చేసి ప్రచురించిందని చెప్పారు. ఇప్పటివరకు, సభ గురించి నివేదికలు అరవై వార్తాపత్రికలలో, ఇతర వార్తా సంస్థలలో ప్రచురించ బడ్డాయి. ఆన్‌లైన్ ఇన్ఫ్లుయెన్సర్లు కూడా ఒక నా సందేశాన్ని ఇచ్చారు. ఇటలీకి చెందిన ఇద్దరు జర్నలిస్టులు పాల్గొన్నారు. వారి సోషల్ మీడియాలో దాదాపు అర మిలియన్ మంది అనుచరులను కలిగి ఉన్నారు. జమాఅత్ సానుకూల నివేదికను ఇచ్చారు.

జమాఅత్ ప్రెస్, మీడియా విభాగం చేసిన పనిని ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో దాదాపు 50 మిలియన్ల మంది చూశారు. దాదాపు 49 వెబ్‌సైట్‌లు ఉన్నాయి. ప్రింట్ మీడియా, అంటే వార్తాపత్రికలు, పదిహేడు కథనాలను ప్రచురించాయి, 20 మిలియన్ల మంది చదివారు. 25ు కార్యక్రమాలు రేడియోలో ప్రసారం చేయబడ్డాయి, వాటిలో 24 ప్రసారం చేయబడ్డాయి. సభ 65ు కార్యక్రమాలలో ప్రసారం చేయబడింది. శ్రోతల సంఖ్య 20 మిలియన్లు. సభను టీవీలో ప్రసారం చేశారు. టీవీ ఛానెల్‌లను దాదాపు 5 మిలియన్ల మంది చూసే వారున్నారు. ఇదేవిధంగా, మీడియా సంస్థలు, జర్నలిస్టులు, ప్రజా ప్రముఖులు సోషల్ మీడియాలో దీని గురించి చాలా రాశారు. ఈ వార్త సోషల్ మీడియా ద్వారా పద్నాలుగు మిలియన్ల మందికి చేరింది.

అల్లాహ్ దయవల్ల, మనం వారందరినీ కలిపితే, ఈ వార్త దాదాపు 100 మిలియన్ల మందికి చేరింది. ప్రసిద్ధ మీడియా సంస్థలు ఐ.టి.వి. ఉంది ఎల్.బి.సి. ఉంది. ది టైమ్స్ ఉంది. ది గార్డియన్ టెలిగ్రాఫ్, డైలీ మెయిల్, ఇండిపెండెంట్ బి.బి.సి., అల్ అరబి ట్వంటీ వన్, డైలీ ఎక్స్‌ప్రెస్ లండన్ ఈవినింగ్ స్టాండర్డ్, న్యూ అరబ్ ఉన్నాయి. వార్తలను అందుకున్న అనేక ఇతర మీడియా సంస్థలు కూడా ఉన్నాయి.

---

(1వ పేజి తరువాత) రమజాన్‌లోనే కాకుండా ఇతర మాసాలలో కూడ ఖుర్‌ఆన్ అవతరించిందనుటలో ఎలాంటి సందేహం లేదు. కాని రమజాన్ మాసపు ప్రత్యేకత ఏమిటనగా, రమజాన్ మాసం వరకు అవతరించిన ఖుర్‌ఆన్ మొత్తాన్ని జిబ్రాయిల్ (అ) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి ఒకసారి పారాయణం చేసేవారు. ఒకవిధముగా చెప్పదలచినచో మరల ఖుర్‌ఆన్ కరీం ప్రవక్త (స) పై అవతరించిందని చెప్పవచ్చును. బుఖారి కితాబుల్ బదల్ వహీలో కూడ ఈ విషయమే గలదు. కావున హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు. కాన రసూలుల్లాహి సల్లల్లాహు అలైహి వసల్లమ అజ్‌వదన్నాసి వకాన అజ్‌వదు మా యకూను ఫీ రమజాన హీన యల్‌ఖాఉ జిబ్‌రీలు వ కాన యల్‌ఖాఉ ఫీ కుల్లి లైలతిన్ మిన్ రమజాన ఫయుదారిసుహుల్ ఖుర్‌ఆన ఫలరసూలుల్లాహి (సల్లల్లాహు అలైహి వసల్లమ) అజ్‌వదు బిల్ ఖైరి మినర్రీహిల్ ముర్‌సలతి . (బుఖారి కితాబుల్ బదఅల్ వహి బాబ్ కఫా కాన బదఅల్ వహి) అనగా రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అందరి కంటే ఎక్కువ దానగుణం గలవారు. కాని రమజాన్ మాసంలో వారు ఎక్కువగా దానధర్మాలు చేసేవారు. ఆ సమయంలో జిబ్రాయిల్ కూడ ప్రవక్త (స)తో కలిసేవాడు. జిబ్రాయిల్ (అ) రమజాన్ మాసపు లోని ప్రతి రాత్రి ప్రవక్త (స)ను కలవడానికి వచ్చేవాడు. ఖుర్‌ఆన్ మొత్తాన్ని ప్రవక్త (స)తో పాటు కలిసి ఒకసారి పారయణం చేసేవారు. ఆ రోజులలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వర్షాన్ని మోసుకవచ్చే గాలుల కంటే వేగంగా ఎక్కువ దాన ధర్మాలు చేసేవారు.

(తఫ్సీర్ కబీర్ సంపుటి 1, పేజి 394-395)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz